జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 13 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 309 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:12 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

**3.64శాతం డీఏ పెంచుతూ ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్,జనవరి 12(ప్రజాజ్యోతి): సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది.

మిగతా1 2లో..

## ఎస్‌బిఐ ఎటిఎం ఛార్జీల పెంపు

న్యూఢిల్లీ,జనవరి 12(ప్రజాజ్యోతి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బిఐ ఇటీవల ఎటిఎం ట్రాన్సాక్షన్ ఛార్జీలను పెంచింది. ఇంటర్‌ఛేంజ్ ఫీజ్ పెరిగిన నేపథ్యంలో ఈ పెంపు అనివార్యమైందని బ్యాంకు ప్రకటించింది. కొత్త

మిగతా 2లో..

# మీరే పరిష్కరించుకోండి

## మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి

## పిటిషన్‌పై తెలంగాణకు సుప్రీం ధర్మాసనం సూచన

- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పిటిషన్
- సుప్రీంలో పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ
- సుప్రీం సీజెఐ జస్టిస్ సూర్యకాంత్ అధికారిక ప్రకటన
- పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ
- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్



న్యూఢిల్లీ,జనవరి 12(ప్రజాజ్యోతి): నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్



అధికారికంగా ప్రకటించారు. పిటిషన్ ఉపసంహరణ నేపథ్యంలో కేసును డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో తెలంగాణా ప్రభుత్వానికి సీజేఐ కీలక సూచనలు చేశారు. నల్లమల సాగర్ అంశంపై రిట్ పిటిషన్ ద్వారా ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన మార్గం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తమ వాదనలు,

మిగతా 2లో..

## సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి

- పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌కు లైన్ క్లీయర్
- అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం
- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ
- కృష్ణా, గోదావరి జలాలు ఆంధ్రాకు తాకట్టు
- బీజేపీ కనుసన్నల్లో దుర్మార్గం అంతా సాగుతోంది
- మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జనవరి 12(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు

మిగతా 2లో..





## దిగ్విజయంగా కొనసాగుతున్న ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ ప్రక్రియ

### సంచలన వార్త కథనాలతో దూసుకుపోతున్న ప్రజాజ్యోతి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ సి.నారాయణ రెడ్డి అభినందనలు**

**సీనియర్ జర్నలిస్ట్ దార్ల. శ్రీనివాస్ తో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ**

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 12 (ప్రజాజ్యోతి) ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిత్యం సంచలన వార్త కథనాలను ప్రచురిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న

మిగతా 12లో..

### ప్రజాసేవలో మీడియా పాత్ర కీలకం

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 12(ప్రజాజ్యోతి):ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని సూర్యాపేట జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజాజ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సకాలంలో చేరవేయడంలో ప్రజా జ్యోతి దినపత్రిక విశేష సేవలు అందిస్తోందని ప్రశంసించారు.సమాచారంతో పాటు ప్రజాప్రయోజనకర అంశాలను సమాజానికి అందించడంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ఉపయోగకరంగా

మిగతా 12లో..

## మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి షాక్

**5 కోట్ల ఆస్తులు సీజ్ చేసిన ఐటి శాఖ**

జనగామ,జనవరి 12(ప్రజాజ్యోతి): జనగామ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి చెందిన రూ.5కోట్ల విలువైన ఆస్తులను ఐటీ అధికారులు అటాచ్ చేశారు. బినామీ యాక్ట్ కింద సిద్ధిపేట, జనగామలో ఆయనకు చెందిన పలు విలువైన ఆస్తులను అటాచ్ చేస్తూ ఐటీ అధికారులు సోమవారం ఈ నిర్ణయం తీసుకున్నారు.

మిగతా 2లో..

# ఎరువుల ఇవ్వలేని వాడు.. ఏం ఉద్ధరిస్తాడు

**అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు**

- గెలిచిన సర్పంచ్‌లతో కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనం
- ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- పాలమూరు పర్యటనలో కేటీఆర్‌కు ఘన స్వాగతం
- గులాబీ మయం అయిన పాలమూరు జిల్లా



మహబూబ్‌నగర్,జనవరి12(ప్రజాజ్యోతి): అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు.మహబూబ్‌నగర్, నారాయణపేట

మిగతా 12లో..

# మండలాలను రేషనలైజ్ చేస్తాం

**అశాస్త్రీయంగా జిల్లాల విభజన**

- వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం
- రిటైర్డ్ జడ్జినేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్



హైదరాబాద్,జనవరి 12(ప్రజాజ్యోతి): తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని,

మిగతా 12లో..

## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

**ఆ మేరకు బ్యాంక్‌తో అనుసంధానించండి**

**అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో సిఎం రేవంత్**



హైదరాబాద్,జనవరి 12(ప్రజాజ్యోతి): వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతోకాలం పెండింగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా చూడాలన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. వాహనం పై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి

మిగతా 2లో..

## పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు

- గుంతలు తవ్వే కార్యక్రమానికిచెల్లుచీటీ
- వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు
- జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు
- ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్

12 లో

## యూరియా వాడకం తగ్గించండి

**ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది**

**రైతులకు మంత్రి తుమ్మల సూచన**

**డ్రోన్ స్ప్రేను ప్రారంభించిన మంత్రి**

ఖమ్మం,జనవరి12(ప్రజాజ్యోతి): పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా

మిగతా 12లో..

## విద్యారంగంలో గేమ్ ఛేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

**వీటి నిర్వహణ బాధ్యత పూర్తిగా కలెక్టర్లదే**

**వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటి సిఎం భట్టి**



హైదరాబాద్,జనవరి 12(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్ట్.. రాష్ట్ర విద్యా రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ఉపముఖ్యమంత్రి మరోసారి తన నిబద్ధతను వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్లతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ స్కూల్స్ నిర్మాణ బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనని ఆయన తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ప్రాజెక్టుకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేశారు భట్టి. స్కూల్స్ నిర్మాణ బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనన్నారు. పనులు

మిగతా 2లో..



## దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

హైదరాబాద్,జనవరి 12(ప్రజాజ్యోతి): దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం

మిగతా 12లో..

**ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం**

**తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత**

**'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సీఎం రేవంత్**

# సంపాదకీయం

## జల రాజకీయాలను తిప్పికొట్టాలి !

నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్ల కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్‌ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూభాత్మకంగా అడుగులు వేయాలి. నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పుడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం. సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత మీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచురిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత మీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి. బిఆర్‌ఎస్ మీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ మీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరమీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. గోదావరి బేసిన్‌లో ఆంధప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం- నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథాగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం- నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది.అయితే ఈ లింక్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుకు సాగాల్సి ఉంది. ఇరు రాష్ట్రాలు కూర్చుని సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్లో విద్వేషాలను రగిల్చేవారిపట్ల జాగ్రత్త వహించాలి.

## విద్యారంగంలో గేమ్ ఛేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

మొదటిపేజీ తరువాయి..

పూర్తి చేయడానికి క్యాలెండర్ ఖరారు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రతి వారం ప్రగతి సమీక్ష జరపాలని.. నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రతి 15 రోజులకు బిల్స్ పేమెంట్ చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.ఈ ఆదేశాల ద్వారా ప్రాజెక్ట్ అమలులో వేగం, జవాబుదారీతనం, పారదర్శకత ఉండేలా చూస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఎక్కువ సంఖ్యలో స్కూల్స్ అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కాగా, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెలంగాణ ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్ట్‌గా చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ అన్నీ ఒకే చోట ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక సమానత్వం, సమగ్ర విద్యా అవకాశాలు అందరికీ అందుబాటులోకి రావాలనేది ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. దేశంలోనే రోల్ మోడల్‌గా, గేమ్ ఛేంజర్‌గా నిలిచేలా ఈ స్కూల్స్ రూపకల్పన చేస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆధునిక సౌకర్యాలు, స్పోర్ట్స్, ఎక్స్‌ట్రా-కరిక్యులర్ యాక్టివిటీస్‌తో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఈ స్కూల్స్ దోహదపడతాయని రేవంత్ ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 105కి పైగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబడుతోంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున స్కూల్స్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్ట్‌కు వేల కోట్ల రూపాయలు కేటాయించారు. బ్జడెట్‌లో రూ.11,600 కోట్లు, మరిన్ని దశల్లో రూ.21,000 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా కుల, మత, ఆర్థిక వివక్షలు తొలగి, అందరూ ఒకే వేదికపై చదువుకునే అవకాశం లభిస్తుంది.

# మీరే పరిష్కరించుకోండి

మొదటిపేజీ తరువాయి..

అభ్యంతరాలను వినిపించాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. అదే సరైన న్యాయపరమైన మార్గమని అభిప్రాయపడ్డారు. తెలంగాణా ప్రభుత్వం పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ కేసును సుప్రీంకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసినట్లు ఆయన ప్రకటించారు. దీంతో భవిష్యత్తులో సివిల్ సూట్ రూపంలో ఈ అంశం మరోసారి కోర్టు ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. పోలవరం ప్రాజెక్టు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే లింక్ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లేవని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తన పిటిషన్‌లో పేర్కొంది. చట్టపరంగా మరింత పటిష్ఠంగా వ్యవహరించాలనే సుప్రీంకోర్టు సూచనతో తెలంగాణా ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకుంది. కేవలం పాలనాపరమైన ఉత్తర్వుల కోసం కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం సివిల్ సూట్ ద్వారా న్యాయపోరాటం చేయాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గోదావరి జలాల తరలింపుపై ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటిషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదించిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

## సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సోమవారం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ విషయంపై హరీష్ రావు ఒక వీడియోను విడుదల చేశారు. నాడు బీఆర్‌ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ మాత్రం దానికి ఉత్తమ్ కుమార్ సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా పోవాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించారు. సివిల్ సూట్÷ల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథేనని అన్నారు.బలహీనమైన రిట్టు వేసి సంక్రాంతి పండుగ సందర్భంగా రేవంత్ చంద్రబాబుకు గురు దక్షణ చెల్లించుకున్నాడని విమర్శించారు. గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీఆర్‌ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. తప్పుకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు వెల్లడించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నదని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ నాయకులు కేవలం పదవుల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసమే కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నరని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న పోలవరం-నల్లమల సాగర్‌పై తెలంగాణ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందని, ఆ బలహీనమైన పిటిషన్ చెల్లదని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని జగదీష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కనుసన్నల్లో ఈ దుర్మార్గం అంతా జరుగుతున్నదని తెలిపారు. హంగు ఆర్భాటంతో సుప్రీంకోర్టుకు వెళ్లిన తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. బయటకు వచ్చిన తర్వాత మొహం చూపించకుండా వెళ్ళిపోయాడని అన్నారు. సుప్రీంకోర్టులో విచారణ అర్హత లేని పిటిషన్ వేసినప్పుడే వీళ్లకు తెలంగాణ ప్రయోజనాలపట్ల సోయి లేదనే విషయం తేలిపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు వాటాల పంచాయతీ, ఢిల్లీకి మూటలు పంపించడమే సరిపోతుందని అన్నారు. రాష్ట్ర సర్కారులోని ఏ శాఖలో ఏం జరుగుతుందో మంత్రులకే తెలియడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దొంగల చేతిలో ఉన్నదని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎ÷-లాట్ల దందా తప్ప మరొకటి తెలియదని విమర్శించారు.

## మాజీ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి షాక్

మొదటిపేజీ తరువాయి..

గతంలో తన కుమార్తె తుల్జా భవానీ రెడ్డి పేరు మీద జనగామ, సిద్దిపేటలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పలు భూములు కొనుగోలు చేశారు. దీనిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఐటీ అధికారులు రంగంలోకి దిగి.. ఆ దిశగా విచారణ చేపట్టారు. తన కుమార్తెను బినామీగా పెట్టి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి భారీగా భూములు కొనుగోలు చేసినట్లు ఐటీ అధికారులకు పలు ఆధారాలు లభ్యమయ్యాయి. ఆ క్రమంలో ఈ భూముల కొనుగోలుపై యాదగిరిరెడ్డి కుమార్తె తుల్జా భవానీరెడ్డిని విచారించారు. ఈ భూములు కొనుగోలు చేసేందుకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందంటూ తుల్జా భవానీ రెడ్డిని ఐటీ అధికారులు ప్రశ్నించారు. ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చిందో తనకు తెలియదని ఐటీ అధికారులకు ఆమె వెల్లడించింది. తన తండ్రి సంతకం పెట్టమని చెబితేనే.. తాను ఈ భూములకు చెందిన సేల్ డీడ్‌పై సంతకం చేశానంటూ ఐటీ అధికారులకు తుల్జా భవానీ దేవి వివరించారు. ఆమె చెప్పిన స్టేట్‌మెంట్‌ను ఐటీ శాఖ ఉన్నతాధికారులు రికార్డు చేశారు. ఈ స్టేట్‌మెంట్ ఆధారంగా సిద్దిపేట, జనగామలో రూ.5కోట్లు విలువైన ఆస్తులను ఐటీ శాఖ అధికారులు ఫ్రీజ్ చేశారు.

## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

మొదటిపేజీ తరువాయి..

డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

మొదటిపేజీ తరువాయి..

జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

## ఎస్‌బిఐ ఎటిఎం ఛార్జీల పెంపు

మొదటిపేజీ తరువాయి..

ఛార్జీలు డిసెంబర్ 1నుంచి అమలులోకి వచ్చాయి. ఇదే తరహాలో గతేడాది ఫిబ్రవరి తర్వాత కూడా ఛార్జీలు పెంచిన సంగతి తెలిసిందే.సేవింగ్స్ అకౌంట్ హోల్డర్లు: ఇతర బ్యాంకుల ఎటిఎంలలో నెలకు 5 ఫ్రీ ట్రాన్సాక్షన్లు చేసుకోవచ్చు. ఫ్రీ లిమిట్ అయిపోయాక.. క్యాష్ విత్‌డ్రాయల్ కు రూ.23 చొప్పున వసూలు చేస్తారు. ఇక, బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, మినీ స్టేట్‌మెంట్ వంటి నాన్-÷నాన్షియల్ లావాదేవీలకు రూ.11 ఛార్జీలుగా వసూలు చేస్తారు.శాలరీ అకౌంట్ హోల్డర్లకు గతంలో అన్‌లిమిటెడ్ ఫ్రీ ట్రాన్సాక్షన్లు ఉండేవి. ఇప్పుడు నెలకు 10 ఫ్రీ ట్రాన్సాక్షన్లు మాత్రమే కల్పించారు. దాని తర్వాత సేవింగ్స్ ఖాతాదార్ల మాదిరే రూ.23 ,ఇంకా రూ. 11 చెల్లించాలి. అయితే, సొంత ఎటిఎంలలో ఛార్జీలు మారలేదు. ఫ్రీ ట్రాన్సాక్షన్లూ పాత పద్ధతిలో అలాగే ఉన్నాయి. సేవింగ్స్ ఇంకా శాలరీ అకౌంట్ హోల్డర్లు ఫ్రీ లిమిట్ దాటినప్పుడు మాత్రమే ఎక్స్‌ట్రా ఛార్జీలు చెల్లించాలి. కరెంట్ అకౌంట్ హోల్డర్లు కూడా ఛార్జీల పెంపునకు ప్రభావితమవుతారు.

## మాజీ సిఎం రోశయ్య సతీమణి కన్నుమూత

హైదరాబాద్,జనవరి 12(ప్రజాజ్యోతి): దివంగత మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సతీమణి కొణిజేటి శివలక్ష్మి(86) కన్నుమూశారు. ఆమె మరణం తెలుగు రాష్ట్రాల్లో విషాదాన్ని నింపింది. శివలక్ష్మి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా ఆమె వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ అమీర్‌పేటలోని తన నివాసంలో కన్నుమూశారు. శివలక్ష్మి మరణం వారి కుటుంబంలోనే కాకుండా, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర విషాదం నింపింది.శివలక్ష్మి మరణ వార్త తెలియగానే తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అమీర్‌పేటలోని రోశయ్య నివాసానికి అభిమానులు, కార్యకర్తలు భారీగా చేరుకొని ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్నారు. రోశయ్యకు శివలక్ష్మి అండగా ఉంటూ, ఆయన రాజకీయ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారని బంధుమిత్రులు తెలిపారు.


**IN THE COURT OF THE HON'BLE II. ADDL. JUNIOR CIVIL JUDGE AT; ADILABAD**

**O.S.No. 71 of 2025**

**Between:-**

Smt. Rudraji Krishnaveni & 3 others — Plaintiffs

And

The Tahsildar, Jainath and 2 others — Defendants

**NOTICE**

To,
Whom so ever it may be concerned.

Whereas the above name plaintiffs have filed the above suit for declaring them as Legal Heirs of Deceased Ramojiwar Vilas.
Hence take notice that if anybody having any objection in this case, they may appear before this court on 27-01-2026 at 10.30 a.m., in person or through Advocate and if no appearance is made on the aforesaid date, the matter will be heard exparte and decided the case on the material available on the record before the court.

// By order of the Court//

Adilabad
Date: 12-01-2026

**Mohammed Aleemuddin**
B.A., L.L.B.,
Advocate, Adilabad
Cell No. 9390081508

## ఇంధనిలో గొర్రెలకు , మేకలకు చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

వాంకిడి,జనవరి 12(ప్రజాజ్యోతి )
వాంకిడి మండల కేంద్రంలోని ఇంధని గ్రామపంచాయతీలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు , మేకలకు చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ నాగోసే రమేష్, పాల్గొని కార్యక్రమాన్ని



ప్రారంభించారు. గొర్రెలు , మేకలకు ఆరోగ్య పరిరక్షణకు చర్మ వ్యాధి నివారణ టీకాలు ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి , రాజు, నరేష్ , వినోద్ , లాలజి , శ్రీకాంత్ పాల్గొని గొర్రెలకు , మేకలకు చర్మ వ్యాధి నివారణ టీకాలు చేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి దినేష్ మరియు గ్రామస్తులు శంకర్ , రమేష్ , సురేష్ , సత్యనారాయణ, భీమన్న , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో కలకలం: రాత్రివేళ హనుమాన్ గుడిలో హుండీ దొంగతనం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 12 ప్రజా జ్యోతి:**
ఆసిఫాబాద్ పట్టణంలోని హడ్కో కాలనీలో ఉన్న హనుమాన్ గుడిలోని హుండీని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన ఘటన కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం, గుడి తలుపుల తాళం చెవులు గద్దలపల్లి మనోహర్ ఇంట్లో గద్దెపై ఉంచే ఆనవాయితీ ఉంది.



భక్తులు దర్శనానికి వచ్చి తాళం చెవిని తీసుకొని దేవదర్శనం అనంతరం అదే స్థలంలో తిరిగి ఉంచుతుంటారు. ప్రతిరోజులాగే నిన్న దర్శన కార్యక్రమం పూర్తయ్యాక తాళం చెవి గద్దెపై ఉండగా, రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాళం చెవిని తీసుకెళ్లి గుడి తలుపులు తెరిచి హుండీని దొంగిలించినట్లు సమాచారం. అనంతరం గుడికి మళ్లీ తాళం వేసి, తాళం చెవిని గుడి ముందు పడేసి వెళ్లినట్లు మనోహర్ గుర్తించారు.
ఈ ఘటనపై వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. హుండీలో ఉన్న నగదు వివరాలను తెలుసుకునే పనిలో పోలీసులు నిమగ్నమై ఉన్నారు.

## క్రిస్ట్ హై స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**రామకృష్ణాపూర్, జనవరి 12 (ప్రజా జ్యోతి):**
రామకృష్ణాపూర్ గద్దెరగాడి లోగల క్రిస్ట్ హై స్కూల్ ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తూ



సంక్రాంతి సెలవుల సమయంలో పాఠశాలను నిర్వహిస్తున్నందున తక్షణమే చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.జాతీయ బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పూరెళ్ళ నితీష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన సెలవులు అన్ని పాఠశాలలకు వర్తించాల్సి ఉండగా, సంబంధిత పాఠశాల వాటిని లెక్కచేయకపోవడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయంపై విచారణ జరిపి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేతకాని కులస్తులు ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాటం చేయాలి

### నేతకాని మహార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత.

జన్నారం,జనవరి12(ప్రజాజ్యోతి)
నేతకానియులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలంటే ఐక్యంగా ఉండాలని నేతకాని మహార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సంఘ సమావేశం నిర్వహించిన అనంతరం నేతకాని కులసంఘ క్యాలెండర్ 2026ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ నేత




మాట్లాడుతూ నేతకాని సమాజం చైతన్యవంతం కావాలని, విద్యాభివృద్ధిలో అద్భుత ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగాలని నేటి విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేవలం మనం సంపాదించుకున్న విజ్ఞానం మాత్రమే మనలను సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పిస్తుందని గుర్తుచేశారు. సభ్య సమాజ అభ్యున్నతికి కృషిచేయాలని మహనీయుల ఆశయ సాధనకు మనమంతా ఐక్యతగా ముందుకు సాగాల్సిన అవశ్యకతను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు, కుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్, మండల అద్యక్షులు రత్నం లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకటే్, సీనియర్ నాయకులు జూనుగురు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గోండుల (ఆదివాసీల) కుంభ మేళ

భారత దేశంలో ఆదివాసి జా తరలలో అతిపెద్ద రెండో జాత ర, తెలంగాణలో ఆదివాసుల రెండో పెద్ద జాతర. ఆదివాసి రాజ్ గోండ్ తెగవారి యొక్క ఆరాధ్య దైవం నాగోబా. ఈ జాతర కేస్లాపూర్ గ్రామం, ఇం ద్రవెల్లి మండలం, అదిలాబాద్ జిల్లాలో ప్రతి సంవత్సరం పు ష్య మాసంలో జరుగుతుంది. ఈ జాతరకి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్ వివిధ రా ష్ట్రాల నుండి ఆదివాసి భక్తులు హాజరవుతారు. ఈ జాతరలో వివిధ కార్యక్రమాలు సంప్ర దా యబద్ధంగా ఆదివాసి పద్ధతిలో నిర్వహిస్తారు. ఆదివాసి తెగలు గోండ్(పర్ధాన్)లో గల మేస్రం వంశస్తుల యొక్క వంశ దేవుని గా నాగోబా (సర్పం)ని ఆ రాధి స్తారు. ఎంతో నియమనిష్ఠలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహణా జరుపుతారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం నాగోబా జాతర





ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి)
భారత దేశంలో ఆదివాసి జా తరలలో అతిపెద్ద రెండో జాత ర, తెలంగాణలో ఆదివాసుల రెండో పెద్ద జాతర. ఆదివాసి రాజ్ గోండ్ తెగవారి యొక్క ఆరాధ్య దైవం నాగోబా. ఈ జాతర కేస్లాపూర్ గ్రామం, ఇంద్రవెల్లి మండలం, అదిలాబాద్ జిల్లాలో ప్రతి సంవత్సరం పు ష్య మాసంలో జరుగుతుంది. ఈ జాతరకి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్ వివిధ రా ష్ట్రాల నుండి ఆదివాసి భక్తులు హాజరవుతారు. ఈ జాతరలో వివిధ కార్యక్రమాలు సంప్ర దా యబద్ధంగా ఆదివాసి పద్ధతిలో నిర్వహిస్తారు. ఆదివాసి తెగలు గోండ్(పర్ధాన్)లో గల మేస్రం వంశస్తుల యొక్క వంశ దేవుని గా నాగోబా (సర్పం)ని ఆ రాధి స్తారు. ఎంతో నియమని ష్ఠలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహణా జరుపుతారు.

### స్థల పురాణం ప్రకారం :

జార్దేవి మహాదేవున్ని ప్రత్యక్షం చేసుకుని శివుని ద్వారా వరం పొందుతుంది. ఈ వరంతో 12 సంవత్సరాలు ప్రతి రోజు నియ మనిష్ఠలతో బేరులి (మర్రి వృ క్షం) దగ్గర పాము పుట్టకి కల శం లేదా జార్ తో ప్రతిరోజు పు ట్టకి జలాభీషేచేసి పూజిస్తుంది. ఫలితంగా జార్దేవ్ కి భార్ దేవ్ జన్మిస్తారు. భార్ దవ్ కి నాగ మోతితో వివాహం జరిపిస్తుం ది. ఈ వివాహ కార్యక్రమాన్ని ఈరా సుఖ తాత పర్యవేక్షణ లో



జరుగుతుంది. వీరు నాగ బీడ్ ప్రాంతంలో స్థిరపడతారు. వారసత్వంగా వస్తున్నాం 'కల శం' 'జారీ' లేదా 'మురడి'ని త న కుమారుడైన జలకల్ దేవు నికి అప్పగించి వీరు తండ్రి మా ట ప్రకారం కేస్లాపూర్ గ్రామం వచ్చి గ్రామానికి పునాది వేసి అక్కడి స్థిరపడతారు. వీరికి ఏడుగురు కుమారులు సం తానం కలరు కేస్లాపూర్ లో పాడిపంటలు, వ్యవసాయం, పంటల అత్యంత దిగుబడితో ధన రాశులతో కళకలా డుతుం డెను. ఇలాంటి సమయంలో



కేస్లాపూర్ గ్రామంలోకి దుష్ట శ క్తులు ప్రవేశిస్తాయి.దీంతో తమ పంటలు, సంపద పూర్తిగా నాశ నం అవుతుంది. ఇలాంటి సమ యంలో తమ దైవం నాగోబా, పాము లేదా సర్పం కేస్లాపూర్ గ్రామంలోకి వచ్చి ఇక్కడే స్థిరా నివాసం ఏర్పరుచుకోవడం వ ల్ల దుష్టశక్తులు మాయమై ము నుపటి పంటలు పశు సంపద సమృద్ధిగా అభివృద్ధి చెందు తుంది. దీనికి ప్రతీక గానే ప్రతి సంవత్సరము గోండ్స్ పుష్య మాసంలో ప్రతి ఏడాది జలం తో నాగ దేవునికి అభిషేకం చే సి సాంప్రదాయ, సంగీత వా యిద్యాలతో ఆచార ప్రకారం ప్ర తి ఏడాది జాతర జరుపు తు న్నారు.

### జాతర కి ప్రచారం..

గోండ్స్ ఆదివాసులు తమ ఆచారం ప్రకారం ముందుగా 'చకడా' (ఎడ్ల బండి)తో నాగో బా పీఠాధిపతి ఇంటి నుంచి బ యలుదేరి తమ బంధువులు గోండ్ వారి గ్రామాలకి వెళ్లి ప్ర చారం చేస్తూ పూజకు కావల సిన కుండలను సిరికొండ గ్రా మంలో గల గుగ్గిళ్ళ వంశం వా రికి తమ పూజకు కావలసిన మట్టికుండలు తయారు చేయ మని చెప్పి కటోడ మరియు గా ధే ప్రధాన్ తిరిగి పీఠాధిపతి ఇం టికి చేరుకుంటారు. దీనిని 'చం దుర్ ధూప్' అని కూడా అంటా రు.

### అభిషేకజలం కోసం గోదావరి కి పాదయాత్ర

నాగోబా పీఠాధిపతి మేస్రం వెం కట్రావు పటేల్ ఆవరణలో అం దరూ హాజరై గత ఏడాది పెద్ద మట్టి కుండలో భద్రపరిచిన క ల శాన్ని బయటికి తీసి, తొమ్మి ది మీటరుల తెల్లని వస్త్రం లో కళశాన్ని ఉంచి మూటకట్టి గత సంవత్సరం వాడిన పాత వెదు రు కర్రలు తీసుకొని నాలుగు ది క్కులకు నమస్కరించి ముందు వరుసలో ప్రధాన్ (పర్ధాన్)జాడీ లేదా మూరడి లేదా కలశం క టోడ (పూజారి) తీసుకొని నడు స్తుంటే వెనకాల ఇతర భక్తులు సాంప్రదాయ దుస్తులైన తెల్లని షర్టు తలకి తెల్లని పాగా ధరిం చి చెప్పులు లేకుండా పాద యాత్రలో వీరు వడగాం, సాలే వాడ, హస్నాపూర్, గౌరీ, కల మడుగు దగ్గర గోదావరి ఒ డ్డు కు చేరుకుంటారు.గత ఏడాది వాడిన పాత వెదురు కర్రలు గో దావరిలో వదిలిపెట్టి



గోదావరికి నమస్కరించి ఈ కలశం లో కొ త్త జలాన్ని సేకరించి తిరుగు ప్ర యాణాన్ని ఉట్నూరు నుండి ఇంద్రవెల్లి చేరుకొని, ఇంద్రవెల్లి లో 'ఇంద్రాణి దేవి'కి పూజ చేసి అనంతరం కేస్లాపూర్ లో గల ఆలయం ఆవరణలోని మర్రి చె ట్టు దగ్గర పాదయాత్రకు వెళ్లిన టువంటి వారు చేరుకుని నీటి జాడిని మర్రి చెట్టుపై కడతారు. మర్రిచెట్టు నీడలో మూడు రో జులు సేద తీరుతారు. ఈ స మయంలో తమ కుటుంబాల ను తమ ఇతర కుటుంబ స భ్యులు, బంధువులు ఎడ్ల బం డ్ల ద్వారా నాగోబాకి చేరుకుం టారు. ఈ మర్రిచెట్టు దగ్గర మూడు రోజులు 'గాదె ప్రధాన్' రాజ్ గోండుల యొక్క చరిత్ర, నాగోబా చరిత్ర, పురాణాలు, ఇతిహాసాలు,సంగీత వాయి ద్యాం, కిక్రి వాయిస్తూ పారా యణం చేస్తారు.

### తూమ్ కార్యక్రమం

మహా పూజకి రెండు రోజుల ముందు మేస్రం వంశీయులు స్వర్గస్తులైన మాతృ, పితృ దే వతల జ్ఞాపకార్థం నిర్వహించే కార్యక్రమం. మొత్తం కార్యక్ర మం వంశీయులను 22 కిత్తా లు అనగా గ్రూపులుగా చేసి వారికి వివిధ పనులను విభ జించి 22 కీత్తల వారు పూజకు సంబంధించిన సామాగ్రి, వంట సామాగ్రి ఓకే చోట సేకరిస్తారు దీన్ని 'సేసా' అంటారు.

### కుర్వేంగ్ సియావాళ్:

మేస్రం వంశంలోని వివిధ కీత్త వారు పూజకి సంబంధించిన మట్టికుండలను పంపకాన్ని పీ ఠాధిపతి పటేల్, కటోడా, గాదే



ప్రధాన్, ప్రధాన్స్ సమక్షంలో ముందుగా భూమాతకి పూజ చేసి, భూమికి తంబాకు లేదా బీడీ ఆకు సమర్పించి నమస్క రించి నాలుగు దిక్కులకు నమ స్కరించి అనంతరం కిత్తాల వా రీగా ఒక్కొక్కరికి మట్టి కుండ లను పంపిణీ చేస్తారు. ఈ మ ట్టి కుండలతో మట్టి చెట్టు దగ్గ ర గల కోనేరు నుండి జలం సేక రించి పూజాకార్యక్రమానికి నై వేద్యం తయారీకి ఈ జలన్నే ఉ పయోగిస్తారు. ఈ కార్యక్రమం లో తమ అల్లుళ్ళకు భాగ స్వా మ్యం కల్పిస్తారు.

### పుట్ట తయారు చేయుట:

ఆలయం ఆవరణలో గల గత సంవత్సరం తయారు చేసిన మట్టి పుట్టను నూతన వెదురు కర్రలతో అల్లుళ్ళు పగలగొట్టి నీ టిని చల్లి మట్టి బంతులను త యారుచేసి ఆ బంతులను 'సత్తిక్ దేవి' ఆలయం నాగోబా ఆలయంలో మట్టి బంతులకి పూజ చేసి అనంతరం పుట్ట త యారు చేస్తారు. పుట్ట ఒకరోజు పగలకుండా ఉన్నట్లయితే త మ అన్నదమ్ములు, ఆడ పడు చులు, బందు గణం సుఖ సం తోషాలతో ఉంటారని నమ్ము తారు. ఈ క్రమం కార్యక్రమం జ రుగుతున్నంత సేపు తమ సాం ప్రదాయ సంగీత వాయిద్యాల యిన తుడుం, డోలు, పెప్రే, కా లికోమ్ చప్పుళ్ళతో కార్యక్ర మం జరుపుతారు.

### గోవాడ్ :




నాగోబా స్థల పురాణం ప్రకారం తమ పూర్వీకులకు సంబంధిం చినటువంటి పశువుల పాక ప్ర స్తుతము ఇటుకలతో గోవాడ్ నిర్మించారు. దీంట్లోనే తమ ఆ డపడుచులు సేద తీరి తమ పూజ సామాగ్రిని ఉంచి దీపా రాధన చేస్తారు. పూజకు సం బంధించినటువంటి నైవేద్యం ప్రసాదం ఇక్కడనే తయారు చేస్తారు.

### మహా పూజ:

ఈ కార్యక్రమంలో బెజ్జా కార్ కి త్త కానుకలుగా అన్ని కిత్తలు వారు అందించిన డబ్బుతో పూజ సామాగ్రి కొనుగోలు చేసి పుష్య అమావాస్య రోజున రా త్రి సమయంలో నాగోబాకి గో దావరి జలంతో అభిషేకంతో మహా పూజ కార్యక్రమాన్ని ర హస్యంగా కటోడ, పటేల్స్, ప్ర ధాన్ మాత్రమే చేస్తారు. పూజ అనంతరం తమ బంధువులే



గాక భక్తులందరూ హాజర వు తారు. ఈ కార్యక్రమాలతో జా తర మొదలవుతుంది. దేవుని సందర్శన కూడా మొదల వు తుంది.

### బేటింగ్ :

మహా పూజ అనంతరం అర్ధ రాత్రి సమయంలో ఆదివాసి మేస్రం వంశంలోని కొత్త కోడ ళ్ళు అప్పటివరకు నాగోబా ఆ లయం ప్రవేశంచేయనటువంటి కోడళ్ళు ఈ



కార్యక్రమం తో ఆ లయ ప్రవేశం చేస్తారు. ముం దుగా వీరు తెల్లని శారీ ధరించి తలపై తెల్లని వస్త్రం ధరించి సత్తిక్ దేవి ఆలయం మరియు నాగోబా మహాలయాన్ని దేవు ని మొట్టమొదటిసారిగా దర్శిం చుకొని తమ ఆడపడుచులకు కట్న కానుకలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమం తమ జీవిత కా లంలో ఎప్పుడైనా దర్శనం చే సుకోవచ్చు. కొత్త కోడళ్ళు ఇం టికి వచ్చిన ఇంటిలో ఎవరైనా చనిపోయినట్లయితే ఆ సంవ త్సరం ఆలయ ప్రవేశం ఉండ దు ఇలా కొందరు 30 నుండి 40 సంవత్సరాలు పెళ్లయినా కూడా తము ఆలయం ప్రవేశం చేయని వారు చాలామంది ఉ న్నారు. ఈ ఆచారం ఇప్పటికీ కొనసాగుతున్నది.

### పెర్సే పేన్ పూజ:

ఆదివాసి గోండ్ వారి ఆది దేవు డుగా పేర్సే పేన్ ను భావిస్తా రు. తమ ఆదిదేవుని పూజించ డం జరుగుతుంది. అన్నికిత్తల వారు పూజ కార్యక్రమానికి హా జరవుతారు. మరియు కుల పె ద్దలు ఇతర పెద్దలు అందరూ సేసా అనే కార్యక్రమంలో సేక రించిన దానితో అందరికీ సహ పంక్తి భోజనాన్ని ఏర్పాటు చే స్తారు. మహిళలకు ఈ కార్యక్ర మానికి అనుమతి లేదు.

### బాన్ పూజ

నాగోబా ఆలయం వెనకాల ఉ న్నటువంటి చిన్న ఆలయమే బాన్ ఆలయం. పూజ కార్యక్ర మంలో ముందుగా పటేల్స్ కిత్త గ్రూప్ వారు పూజ చేసిన అనం తరం మిగతా వారు పూజ చే స్తారు. ఇందులో బెట్టింగ్ అయి న కార్యక్రమాల హాజరైన కొత్త కోడలు మట్టికుండలతో నీరు తీసుకువచ్చి ఇక్కడ పుట్ట త యారు చేసిన అనంతరం 11 మట్టి చిన్న కుండలకు సింధూ రంతో అలంకరించి ఆలయం లో ఆడపడుచులకి కట్న, కా నుకలు సమర్పించి ప్రసాదంగా డారి, బేలి, మినప గారేలను నైవేద్యంగా సమర్పిస్తారు. అ నంతరం హాజరైన మహిళ లం దరూ తమ సంగీత వాయిద్యా లు చప్పుల్ల మధ్యన 'డేంసా', 'థింసా' నృత్యం చేస్తూ ఆనంది స్తారు.

### దర్బార్:

ఆదివాసుల సమస్యల పరి ష్కారానికి దర్బార్ ఒక వేదికగా మారినది. 1946 సంవత్సరం లో హైమన్ డార్ఫ్ ఈ దర్బార్ కార్యక్రమాన్ని మొదలు పెట్టా రు. అప్పటినుంచి ఇప్పటి వర కు నిరంతరంగా ప్రతి ఏడాది నాగోబా జాతర కొనసాగు తుంది. ఈ సమావేశానికి మం త్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, జిల్లాప్రధాన అధికారులందరూ హాజరవు తారు. ఆదివాసులు తమ యొక్క సమస్యలను వి న్నవిస్తారు.అలాగే సమస్యల పరిష్కారం కూడా జరుగుతుం ది. ఇక్కడ ప్రభుత్వం ఇచ్చేటు వంటి స్తిర, చేర ఆస్తులు వివిధ పథకాల అస్తుల పంపకాలు కూడా జరుగుతాయి. అలాగే ఆదివాసులు తమ కళా ప్రదర్శ న సంగీత వాయిద్యాలు, నృ త్యాలు కళారూపాలు ప్రద ర్శి స్తారు.

### బేతాళ్: కార్యక్రమం

జాతరలో చిట్టచివరి కార్యక్ర మం గోవాడ్ ప్రాంతానికి కటో డ, పటేల్స్, ప్రధాన్స్, గాదె ప్రధాన్ ఇతరులు చేరుకుంటా రు. వీరికి మహిళలు నూతన కర్ర పీట వేసి వారి పాదాలను జలంతో శుభ్రపరుస్తారు. అ నంతరం గోండు వంశీయులు ఇక్కడ దివీటీలకి తాము స్వ యంగా తయారు చేసిన గాను గ నూనెను నువ్వుల నూనె అందిస్తారు. అనంతరం కటో డా, పటేల్స్ తమ కళ ప్రదర్శన లో చేతిలో గల కర్రతో కర్ర సా ము చేస్తూ తమ నృత్య ప్రద ర్శన చేస్తారు. అనంతరం సంగీ త వాయిద్యాలు చప్పులతో చిన్న, పెద్ద మహిళ, పురుష లు అందరు కలిసి నృత్యాలు చేస్తూ బుడందేవ్ శ్యామ్ పూర్ బయలుదేరుతారు.

### మేస్రం వంశంలో పని విభజన:

పనికొరకు కీత్తలు 22 కలవు. అవి పటేల్ కిత్త, సిపాయికిత్త, కోర్కార్ వారికిత్త, గాయకి కిత్త, జాడే కిత్త, బొడ్డిగూడకిత్త, సం కేపల్లి కిత్త, జోఫాకిత్త, వాడే కిత్త, ఉద్రపూరేకిత్త, యవతి కిత్త, గారుడికిత్త, రుకాంకిత్త, సఫాలీకిత్త, ఆరకాయికిత్త, డాకలికిత్త, దప్పుకిత్త, బండి కిత్త,ఎంపెళ్ళికిత్త, బెజ్జోర్ కార్ కిత్త, ప్రదాన్ కిత్త మొదలైనవి వీరికి అప్పగించిన పని సక్ర మంగా నిర్వహిస్తారు. తమ నా గోబా జాతర నిర్మహణలో త మ వంతు పాత్ర పోషిస్తారు.

# ప్రజావాణికి 72 ఫిర్యాదులు

**గద్వాల జనవరి 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ అధికారులకు





ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 72 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి



కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో గళమెత్తుతున్న నాయకురాలు ప్రియాంక గాంధీ : డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, జనవరి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ అగ్రనాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ తదితర నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రియాంక గాంధీ ఎంపీగా పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ధైర్యంగా ప్రశ్నిస్తూ ప్రజల తరఫున గళమెత్తుతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్ వేదికగా ప్రస్తావిస్తూ పోరాడుతున్న నాయకురాలిగా ఆమె నిలుస్తున్నారని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంక గాంధీ అనేక సభల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చంద్రకుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు అజ్మత్ అలీ, ఫయాజ్, రాములు యాదవ్, ఫక్రు, బాలస్వామి, ప్రవీణ్, పీర్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**
ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఇంటర్మీడియట్ ప్రాక్టిల్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించాలని షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలకు సకాలంలో



చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయానికి నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య మాట్లాడుతూ పరీక్షల వివరాలను వెల్లడించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుండి 21వ తేది వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో జనరల్, ఒకేషనల్ కలిపి ప్రాక్టికల్ పరీక్షలకు 5639 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. వారిలో ఇంటర్మీడియట్ జనరల్ ద్వితీయ సంవత్సరం 3360 మంది విద్యార్థులు, ఒకేషనల్ మొదటి, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2279 పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 29 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల అనంతరం ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు మొదలై మార్చి 18వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి:జిల్లా అదనపు ఎస్పీ కే.శంకర్

**గద్వాల జనవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11అర్జీలను జిల్లా అదనపు ఎస్పీ కె.శంకర్ పరిశీలించారు.ఫిర్యాదు దారులతో జిల్లా అదనపు ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి-04,గొడవకు సంబంధించి-05,ఇతర అంశాలకు సంబంధించి -02 ఫిర్యాదులు రావడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా



సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు,ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

## మఖ్తల్ మున్సిపల్ వార్డు వారి ఓటర్ లిస్ట్ విడుదల

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**
రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు అధికారులతో కలిసి మున్సిపల్ ఎలక్షన్- 2026 కు సంభందించిన




వార్డుల వారీగా ఓటర్ లిస్ట్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈఈ నాగశివ,మున్సిపల్ సిబ్బంది విష్ణు, అనిల్, ఖాదర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి రద్దీకి ముందస్తు చర్యలు

**బాలానగర్‌లో ట్రాఫిక్‌ను సజావుగా నడిపిన పోలీసులు**
**ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**
**జిల్లా ఎస్పీ జానకి**

**మహబూబ్‌నగర్, జనవరి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా హైదరాబాద్ నగరం



నుంచి ఇతర జిల్లాలు, స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై లెనిన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. బాలానగర్ పట్టణంలో నేషనల్ హైవే--44 పై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఫ్లైఓవర్ పనుల కారణంగా వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా, అక్కడే మోహరించిన ఎస్సై లెనిన్ మరియు సిబ్బంది వాహనాలను క్రమబద్ధంగా మళ్లిస్తూ ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగించారు. దీంతో పండుగ నిమిత్తం స్వగ్రామాలకు వెళ్తున్న ప్రయాణికులు ఎలాంటి ఆలస్యం లేకుండా తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. ప్రజల సౌకర్యమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, పండుగ కాలంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

### – వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**
జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.



సోమవారం హైదరాబాదు నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు కలెక్టర్లు అంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈరోజు వార్డు వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ తుది జాబితా ప్రదర్శించడంతోపాటు, 16వ తేదీ నాడు పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ తుది జాబితాలను ప్రదర్శించాల్సి ఉ ంటుందని సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రిటర్నింగ్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను నియమించేలా అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. రిజర్వేషన్ కు సంబంధించి 2024లో నిర్వహించిన సామాజిక ఆర్థిక జనాభా సర్వే డేటా ఆధారంగా, మహిళలకు సంబంధించి 50% రిజర్వేషన్లను లాటరీ పద్ధతి ద్వారా, ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లు 2011 సెన్సస్ ఆధారంగా ఖరారు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల్ని సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు వార్డుల వారీగా ఓటర్ తుది జాబితా ప్రదర్శించడం జరిగిందన్నారు. అనంతరం మునిసిపల్ కమీషనర్ లకు పుర ఎన్నికలపై దిశా నిర్దేశం చేస్తూ ఓటర్ జాబితాను అన్ని గుర్తింపు పొందిన పార్టీలకు సమర్పించి అక్విటెన్స్ తీసుకోవాలన్నారు. ఈరోజు ప్రదర్శించిన జాబితాపై ఏమైనా అభ్యంతరాలు వస్తే స్వీకరించి పరిష్కరించాలని సూచించారు. అనంతరం 16వ తేదీన పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రదర్శించాలని ఆదేశించారు.
ఓటర్ జాబితాలో చనిపోయిన వారి ఓట్లను, గ్రామీణ ఓట్లను జాగ్రత్తగా అన్ మ్యాప్ చేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ కోసం మున్సిపల్ కమిషనర్లు ఎంపిక చేసుకున్న భవనాల్లో ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఎంపిక చేసుకున్న భవనాలను మున్సిపల్ కమిషనర్లు ప్రత్యక్షంగా వెళ్లి సందర్శించి అక్కడ సదుపాయాలను తనిఖీ చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. సోమవారం హైదరాబాదు నుంచి ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్, సిఎస్ రామకృష్ణారావుతో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో



పాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య వీసీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉ పముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఎన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరయ్యాయి వాటి నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి అనే వివరాలను ఆరా తీశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరయి ఇంకా వాటికి భూ కేటాయింపు జరగని నియోజకవర్గాల్లో కలెక్టర్లు చొరవ తీసుకొని వేగంగా భూమి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే శంకుస్థాపన పూర్తయిన జిల్లాల్లో నిర్మాణ పనులు వేగంగా కొనసాగించాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అనేది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అంశమని, అన్ని వర్గాల విద్యార్థులని సకల సౌకర్యాలతో ఒకచోట చదువుకునే విధంగా చేసిందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. కాబట్టి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునే విధంగా నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వం వీటిని నిర్మాణం పూర్తి చేయాలని భావిస్తుందని ఆ దిశగా పనులు ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో, సకల మౌలిక సదుపాయాలు ఉండేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. నిర్మాణ పనుల్ని జిల్లా కలెక్టర్లు నెలకొకసారి ప్రత్యక్షంగా పర్యటించి పరిశీలించాలని సూచించారు. వారానికి ఒకసారి ఆన్లైన్ ద్వారా పాఠశాలలో నిర్మాణ పనుల్ని సమీక్షించాలన్నారు. పనులు అత్యంత నాణ్యవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఈవో అబ్దుల్ ఘని, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ఆత్మకూరు, జనవరి 12 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. యువ శక్తి అనునది అణు శక్తి కంటే బలమైనదని.. యువజన చైతన్యమే లక్ష్యంగా, యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాలలో చాటి చెప్పి.. యువతలో ఆత్మ విశ్వాసం, పట్టుదల, దృఢ సంకల్పం పై రచనలు ప్రసంగాలతో చైతన్య వంతులను చేసిన శ్రీ స్వామి వివేకానంద చాలా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశ ఖ్యాతిని, మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద గారు భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారు. యువతకు స్ఫూర్తిగా మార్గ నిర్దేశకుడిగా నిలిచిన స్వామి వివేకానంద జయంతి (జనవరి 12) పురస్కరించుకుని ఆయన చెప్పిన సూక్తి ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం అన్న మాటలను గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రావణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బోల్లెపల్లి రాజు గౌడ్, భయ్యా రాజు, యువ మోర్చా అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, మామునూరి శ్రీనివాస్, రెచర్ల నరేశ్, మాచర్ల స్వామి, బలభద్ర కైలాసపతి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, ఊకంటి శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు

**ఎల్కతుర్తి జనవరి 12 (ప్రజా జ్యోతి) :** ఖమ్మంలో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాములు పిలుపునిచ్చారు. భారతదేశంలో సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సోమవారం బస్టాండ్ కుడలి అంబేద్కర్ చౌరస్తా వద్ద గోడ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉట్కూరి రాములు మాట్లాడుతూ, ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకే దక్కుతుందని అన్నారు. కార్మిక, విద్యార్థి, యువజన, రైతు, మహిళ తదితర ప్రజాసంఘాలను నిర్మించి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంకుశ నైజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. ఆ పోరాటంలో సుమారు నాలుగున్నర వేల మంది అమరులు త్యాగాలు చేసి, 3000 గ్రామాల విముక్తికి పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచేందుకు దోహదపడ్డారని తెలిపారు. ఆ సాహసోపేత పోరాటాలే తర్వాత అనేక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. భూమి పోరాటాల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించిన ఘనత కూడా సిపిఐకే దక్కుతుందన్నారు. నేటి రోజుల్లో ప్రజలకు ఏ సమస్య ఎదురైనా పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరల పెరుగుదలకు పోరాటాలు సిపిఐ ద్వారానే జరుగుతున్నాయని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో




సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు మద్రి శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, నిమ్మల మనోహర్, సూర మొగిలి, అశోక్ రావు, మోహన్ రెడ్డి, ఎంజాల పోశయ్య, ఎం. మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పార్టీ రెండు కళ్ల సిద్ధాంతంతో కాంగ్రెస్ బలోపేతం

## – 26 డివిజన్‌లలో కాంగ్రెస్ జెండా ఎగరాలి – ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12,(ప్రజా జ్యోతి) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం--పార్టీ రెండు కళ్ల సిద్ధాంతంతో అభివృద్ధి, సంక్షేమం, కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పని చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ డీసీసీ భవన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పార్టీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 26 డివిజన్‌లలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని స్పష్టం చేశారు.కష్టపడి పనిచేసే కార్యకర్తలకే పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని, ప్రతి డివిజన్‌లో ఒకరోజు పర్యటన చేపట్టి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. బూత్ వారీగా ఓటింగ్ తగ్గుదలకు కారణాలు విశ్లేషించుకోవాలని సూచించారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులనే సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని, గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.ఈ సమావేశంలో ఎంపీ కడియం కావ్యతో పాటు టీపీసీసీ, జిల్లా, నగర కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గంలో మారుతున్నా రాజకీయ సమీకరణలు..

## – అధికార కాంగ్రెస్ పార్టీని వీడుతున్నా కీలక నేతలు – బిఆర్ఎస్ పార్టీలోకి మొదలైన వలసలు..



**నర్సంపేట జనవరి 12 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట హామీల అమలులో విఫలమైనా కాంగ్రెస్ సర్కార్.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు మేజర్ గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నవి అధికార కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది.

రైతులను, మహిళలను, యువకులను, విద్యార్థులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. కెసిఆర్ పాలనలో నేను శాసన సభ్యునిగా శాంతి,సంక్షేమం ,అభివృద్ధితో నర్సంపేట నియోజకవర్గంను ముందు వరుసలో నిలిపాను చరిత్రలో నిలిచిపోయే విధంగా నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించాను స్థానిక శాసనసభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల స్వార్ధ రాజకీయాలతో ప్రజలు పూర్తిగా విసుగు చెందారు.స్వల్ప కాలంలోనే ప్రజలలో మార్పు మొదలైనది. మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నా,నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాము ఈ కార్యక్రమంలో ఒడిసిఎంస్ ఛైర్మెన్,ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్,జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు,మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్,మాజీ మున్సిపల్ ఛైర్మన్,వైస్ ఛైర్మెన్,మండల పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు,పట్టణ పార్టీ బాధ్యులు,మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి అత్యధికంగా 50 కోట్ల నిధులు మంజూరు

## – 7 కోట్ల పనులకు శంకుస్థాపన చేసుకున్నాం – స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :** స్టేషన్ ఘనపూర్ కేంద్రంలో 7 కోట్ల రూపాయలతో పలు కాలనీలలో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాలను కలిపి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఏర్పాటు చేసినట్లు అందుకు సంబంధించి 25 జనవరి 2025 రోజున ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజిలు, విద్యుత్, త్రాగు నీరు సమస్యల పరిష్కారానికి 50కోట్లతో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తే 29 సెప్టెంబర్ 2025 నాడు స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిందని ఇంత పెద్ద మొత్తంలో రాష్ట్రంలోని ఏ మున్సిపాలిటీకి నిధులు ఇవ్వలేదని అన్నారు.

అందులో భాగంగానే 7కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, మరో 11కోట్ల పనులకు వారం రోజుల్లో శంకుస్థాపన చేసుకుంటామని తెలిపారు. ఈ 11కోట్ల పనులలో లైబ్రరీ, మున్సిపాలిటీ కార్యాలయం, ఇంటిగ్రెటెడ్ మార్కెట్ వంటి పనులు ఉన్నాయని వివరించారు. మున్సిపాలిటీకి మంజూరు అయిన 50కోట్ల పనులను సంవత్సరంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసి మరో 50కోట్లు మంజూరు తీసుకువస్తానని వెల్లడించారు. నియోజకవర్గానికి మరో 3,500 ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని



అందులో మున్సిపాలిటీలోని 18వార్డులకు వార్డుకు 25 చొప్పున మొత్తం 450 ఇందిరమ్మ ఇళ్లను స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాట్ర పెల్లిలో ఘనంగా స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు





**– దేశ భవిత యువత చేతుల్లోనే ఉంది**
**– ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి.**
**– ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి జనవరి 12 ప్రజా జ్యోతి :** భారతదేశ భవిత యువత చేతుల్లోనే ఉన్నది అని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కాట్రా పెల్లి గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో 163వ వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కాట్రపల్లిలో వివేకానంది జయంతి ఉత్సవాలకు హాజరు కావడం జరిగిందని అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని పూల విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన విగ్రహ దాత.ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు.పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,స్థానిక సర్పంచ్ రాపాక పద్మ, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్, వివేకానంద యూత్ వ్యవస్థపాక అధ్యక్షులు ముద్రబోయిన శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు చెన్నబోయిన విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు కత్తి సుధాకర్ పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి,ఐత జంపి యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హార్దిక శుభాకాంక్షలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12,(ప్రజా జ్యోతి) :** టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ నూతన ఛైర్మెన్‌గా ఇటీవల నియామకం కాబడిన మానకొండూరు శాసన సభ్యులు పెద్దలు డా.కవ్వంపల్లి సత్యనారాయణను సోమవారం రోజు హైదరాబాద్ లోని హరిత ప్లాజాలో మర్యాద పూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపిన. టీపీసీసి ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ –ఛైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, వరంగల్ ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు నమిండ్ల శ్రీనివాస్, డా. పెరుమాండ్ల రామకృష్ణ, దబ్బేట. రమేష్, దుర్గం శేఖర్, నత్తి కోర్నేల్, అర్షం అశోక్, గొర్రె మహేందర్, తుళ్ళ రవి, డా. చేపూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్



**పరకాల, జనవరి 12,(ప్రజా జ్యోతి) :** గణపతి ఫ్రెండ్స్ షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను పరకాల సీఐ క్రాంతి కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ప్రధాన విభాగంలో తొలి బహుమతిని బండారి గిరిప్రసాద్, మునావత్ రమేష్‌లు దక్కించుకోగా, రెండో బహుమతిని మారపెల్లి రణధీర్, మద్దెల దామోదర్‌లు సొంతం చేసుకున్నారు. 45 ప్లస్ విభాగంలో తొలి బహుమతి సుధమల్ల అనిల్ కుమార్, దామోదర్‌లకు లభించగా, రెండో బహుమతి రాజు, ఆజాద్‌లకు దక్కింది.వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న క్రీడాకారులకు గణపతి ఫ్రెండ్స్ షటిల్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్జు, బాలకృష్ణ, నాగరాజ్, సాయికృష్ణ, వెంకన్న, దేవేందర్, ప్రకాష్, సాయి, చందు, బంటి, వర్ధన్, అశోక్, సురేష్, మార్కండేయ, శ్రీధర్, సతీష్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ టీవీ యాంకర్ సుమ కనకాల





**హనుమకొండ జనవరి 12 (ప్రజా జ్యోతి) :** సోమవారం ప్రముఖ టెలివిజన్ యాంకర్ శ్రీమతి సుమ కనకాల అమ్మవారినిదర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ అర్చకులు అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి మహాదాశీర్వచనం నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న, మయూరి రామేశ్వర్ రావు, శ్రీ ఓరుగంటి పూర్ణచందర్,సూపరింటెండెంట్ శ్రీ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు శ్రీమతి సుమ కనకాలతో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపడంతో ఆలయ ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# నృత్య కళాకారిణి ఇనుగాల తనుశ్రీ మృతికి సంతాపం

**– వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 12,(ప్రజా జ్యోతి) :** వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన వర్ధమాన నృత్య కళాకారిణి ఇనుగాల తనుశ్రీ(19) అనారోగ్యంతో హైదరా బాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆదివారం మృతిచెందారు. తనుశ్రీ భరత నాట్యం, కూచి పూడి, కథక్ నృత్య ప్రదర్శనలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుతో పాటు పలు జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన ఇనుగాల సునీల్ కుమార్, కవిత దంపతుల పెద్ద కూతురు తనుశ్రీ కొంత కాలంగా బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్నారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తనుశ్రీ భౌతిక గాయానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సునీల్ కుమార్ కుటుంబానికి సంతాపం తెలిపారు. వారికి మనో ధైర్యం కల్పించాలని దేవుని కోరారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తెలిపారు.

# పేదింటి ఆడపిల్లలకు వరం కల్యాణ లక్ష్మి పథకం

**– తల్లిదండ్రుల ఆర్థిక భారం తగ్గించడానికి కల్యాణ లక్ష్మి**
**– కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**
**– 28 మంది లబ్ధిదారులకు 28 లక్షల 3 వేల 248 రూపాయల చెక్కులను దిదార్లకు పంపిణీ – పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





**రాయపర్తి జనవరి 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 28 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ. 28,03,248/- రూ. విలువైన కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారుల చేతికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద మరియు బలహీన వర్గాల కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాలు మహిళల గౌరవాన్ని కాపాడుతూ, సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పూర్తి పారదర్శకతతో అమలు జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఆర్థిక సహాయం అందుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ ఆర్ ఐ చంద్రమోహన్ జిపిఓ లుస్థానిక పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామ సర్పంచులు, రాయపర్తి మండలానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా కృష్ణమాచారి ఎఎంసి వైస్ ఛైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి సర్పంచులు గారే సయేంద్ర బిక్షపతి మహేందర్ రెడ్డి, పిసిసి మాజీ వైస్ ప్రెసిడెంట్ బిల్లా సుధీర్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డినాయక్మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సానుకూల వాతావరణంలో ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించబడింది.



## భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు.. స్వామి వివేకానందుడు

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**



**తుంగతుర్తి, జనవరి 12,(ప్రజా జ్యోతి) :** భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచమశీతట చాటి చెప్పిన మహనీయుడు స్వామీవివేకానందుడని ఆయన జీవితమంత యువత ను చైతన్యవ శీతుల్ని చేస్తూ స్ఫూర్తి నిచ్చేవారని అన్నారు. స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా మండల పరిధి బండరామరం గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అర్పించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ.. యువత స్వామి వివేకాఆనంద అశయాలతో ముందుకుసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్,మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, సైదులు, జేసీరెడ్డి, రామకృష్ణ, సైదులు, రాంబాబు, మహేందర్, శేఖర్ తదితర యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలి: దండ శ్యాంసుందర్ రెడ్డి



**తుంగతుర్తి, జనవరి 12,(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా సెక్రెటరీ దండ శ్యాంసుందర్ రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకొని పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను వెంటనే ఇవ్వాలన్నారు. రెండేళ్లుగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ ను అన్నింటిని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు లక్ష్మి కాంత్ రెడ్డి, కొండేటి రవీందర్ రెడ్డి, బందు కృష్ణయ్య, తాళ్లపెల్లి యాదగిరి, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, కాసం మల్లయ్య, మాధవరావు, ఇంద్రసేనారెడ్డి, పులుసు పుల్లయ్య, చిత్తలూరి లింగయ్య, దాసు, సోమయ్య, కరుణాకర్, పురుషోత్తం, లలిత, లాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## యువతరం స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి



**హాలియా, జనవరి 12 (ప్రజాజ్యోతి) :** నేటి యువతరం స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని హాలియా సీఐ సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ అన్నారు. సోమవారం స్వామి వివేకానంద 164 జయంతిని పురస్కరించుకొని హాలియా పబ్లిక్ స్కూల్లో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృతము చేయడమే కాకుండా అమెరికా ఇంగ్లాండ్ లో యోగ వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసాల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి స్వామి వివేకానందాకే దక్కిందని వారు అన్నారు.వివేకానందుడు తన ప్రబోధాత్మక ప్రసంగంతో ఇండియాకే కాకుండా ప్రపంచానికే ఆత్మబంధువుగా నిలిచారన్నారు. అనంతరం జయంతి సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో గుర్రం ప్రభాకర్ రెడ్డి,రాయప్రోలు మురళీ శర్మ,తడకమళ్ల శ్రీనివాస్,నోముల నరేష్,చరణ్,వెంకటేష్,వెంకన్న, కోటిరెడ్డి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ ముఖ్యనేత..?




**గుండాల, జనవరి 12 (ప్రజా జ్యోతి) :** గుండాల మండల రాజకీయాల్లో త్వరలో కీలక పరిణామం చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. గుండాల మండలానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్యనేత ఒకరు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం అందుతోంది.అతి తక్కువ సమయంలోనే బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ మండల స్థాయి నాయకునిగా ఎదిగిన ఆయన,గతంలో మూడు పర్యాయాలు వివిధ పదవులను అనుభవించారు.అయితే ప్రస్తుతం పార్టీ అధికారంలో లేకపోవడంతో పాటు రాజకీయ భవిష్యత్తుపై ఆలోచనల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.ఈ నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌లో చేరిక ఖాయమైతే గుండాల మండల రాజకీయ సమీకరణాల్లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉండగా, ఈ వార్తపై బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.

## మునిసిపాలిటీలో తుది ఓటర్ల జాబితా ప్రచురణ



**భూదాన్ పోచంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ 2వ సాధారణ ఎన్నికల 2026 సందర్భంగా భూదాన్ పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలోని (13) వార్డులకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను సోమవారం అధికారికంగా ప్రచురించారు. ఈ తుది ఓటర్ల జాబితాను పోచంపల్లి మునిసిపల్ కార్యాలయం మరియు తహసిల్దార్ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచినట్లు కమిషనర్ అంజన్ రెడ్డి తెలిపారు. అర్హులైన ఓటర్లు తమ పేరు, వివరాలు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు ఉన్నచో సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టినట్లు పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ నూతన సర్పంచులకు పరిచయ - సన్మాన కార్యక్రమం




**గుండాల, జనవరి 12 (ప్రజా జ్యోతి):** గుండాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచుల పరిచయాలు, సన్మాన కార్యక్రమం ఎంపీడీవో చండీరాణి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ పేర్లు వెల్లడిస్తూ పరిచయాలు చేసుకున్నారు.అనంతరం వారిని శాలువాలతో సన్మానించి అభినందించారు.గ్రామాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో చండీరాణి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మండల విద్యాధికారి అగ్గి రాములు (ఎంపీఓ) సలీం, వెటర్నరీ డాక్టర్ యాకూబ్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి ప్రవీణ్, స్థానిక ఎస్సై ఎం. తేజం రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం - పశువైద్యాధికారి చైతన్య



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలో పశు సంవర్ధకశాఖ, పశు గణభివృధి శాఖ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ శిభిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ చైతన్య మాట్లాడుతూ పశువులు ఈనిన తర్వాత మూడు నెలల్లో తిరిగి సుడి కట్టించుకోవాలని అన్నారు. 40 కట్టని పశువులకు,70 దూడలకు , లేగలకు ఈ శిబిరంలో ఉచితంగా మినరల్ మిక్సర్,నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు శికిలం కుమారస్వామి, బండి. సుధాకర్, వరికుప్పల.శ్రీకాంత్, మైత్రి మెరుగుమల్ల. స్వామి,తుంగ. శ్రావణ్, పాడి రైతులు వట్టిపల్లి. నవీన్, ఊత. ప్రవీణ్, ఇక్కిరి.శ్రీనివాస్, వట్టిపల్లి. రాజు, కర్ణాకర్,దొంతుల,వంశీ,వర్ధన్, కూళ్ళ.ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారధిగా నిలవాలి : ఎంపీడీవో, ఎంఈఓ

**- ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ - కొద్ది కాలంలోనే ప్రజాధరణ పొందిన ప్రజా జ్యోతి**
**- గుండాల ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ**



**గుండాల జనవరి 12(ప్రజా జ్యోతి) :** పత్రికలు ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా నిలవాలని గుండాల మండల ఎంపీడీవో చండీరాణి ఎంపిఓ సలీం అన్నారు. సోమవారం గుండాల మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా జ్యోతి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. నిర్భయంగా నిజాలను నిరూపిస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలకే ఎల్లప్పుడూ ప్రజాదరణ ఉంటుంద న్నారు. కొద్ది కాలంలోనే ప్రజా జ్యోతి పత్రిక ప్రజల్లో మంచి గుర్తింపు సాధించిందని ప్రశంసించారు. ఇదే విధంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, అధికారులను మరియు ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజల ఆదరణను మరింతగా పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి మండల రిపోర్టర్ సుదగాని హరికృష్ణ గౌడ్, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు భవాని మనోహర్ నూరు రమేష్ మధు సోఫియా ప్రియాంక నాగరాజు ఇస్మాయిల్ సైదులు నరేందర్ రెడ్డి దయాకర్ రెడ్డి అనిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గ్రామమే శక్తివంతమైన తెలంగాణ

**- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**
**- చీపురు పట్టి గ్రామ వీధులను ఊర్చిన ఎమ్మెల్యే**




**ఆలేరు జనవరి 12 (ప్రజా జ్యోతి) :** స్వచ్ఛమైన గ్రామమే శక్తివంతమైన తెలంగాణ అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో గ్రామస్తులు స్వచ్ఛందంగా నిర్వహించిన పారిశుద్ధ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వం చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన పరిసరాలే ఆరోగ్యకర మైన సమాజానికి పునాది అని వివరించారు. అంతకు ముందు గ్రామంలో చీపురు పట్టి గ్రామ వీధులను తనే స్వయంగా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిమతి రేణుక నరసయ్య, ఉప సర్పంచ్ శశిరేఖ సుదర్శన్, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉట్కూరు సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్, వార్డు సభ్యులు అంజయ్య, శ్రీలత, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం (రావే) ఎంతో ముఖ్యం




**పెన్ పహాడ్ మండలం జనవరి 12 (ప్రజా జ్యోతి) :** గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావే)లో భాగంగా లయోలా అకాడమీ, హైదరాబాద్‌కి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పిఆర్ఏ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. మండల పరిధిలోని దూపాడు రైతువేదిక నందు నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం, వెన్ దయాగ్రమ్, పై చార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న యాజమాన్య పద్ధతులు మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కలిపించారు. అదేవిధంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం రైతులకు అవగాహన కల్పించారు.పై రైతులు ఒకే పంట కాకుండా సమగ్ర వ్యవసాయం చేస్తూ సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచిదిగుబడులు పొందవచ్చునని తెలియజేశారు.కార్యక్రమంలో దుపహాడ్ సర్పంచ్ కమలమ్మ గారు కేవీకే శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, డి ఆదర్శ్, పి అక్షిత్ సాయి, రైతులు లక్ష్మీనరసయ్య, భరత్, లక్ష్మీనారాయణ, మరియు విద్యార్థినులు సాత్విక, వంశిక, ఫర్హీనా, రుతిక, నవ్య, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## విద్య-వైద్యానికి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యత

**- అన్నారం గ్రామంలో అంగన్వాడి భవనం, ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల**




**తుంగతుర్తి, జనవరి 12,(ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో నీ ప్రజా ప్రభుత్వం విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనం, ఆరోగ్య ఉప కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం, పిల్లలకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. అంగన్వాడి భవనంతో చిన్నారులకు సురక్షిత వాతావరణంలో పోషణ, విద్య అందుతుందని, ఆరోగ్య ఉప కేంద్రం ద్వారా గ్రామస్థులకు దగ్గర్లోనే వైద్య సేవలు లభిస్తాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు తీసుకువస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీడీవో శేష్ కుమార్, డిఎంఅండ్ హెచ్ ఓ వెంకటరమణ, డాక్టర్ లింగమూర్తి, సిడిపిఓ శ్రీజ,పంచాయతీ రాజ్ డిఈ లింగా నాయక్, ఏ ఈ మహేష్, గ్రామ కార్యదర్శి రమేష్,సంబంధిత అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ వార్డు సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత

**- 22100 ఆర్థిక సహాయం అందజేత**



**ఆలేరు జనవరి 12 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012బిబి2013 సంవత్సరంలో పదవ తరగతి చదివిన ఎర్ర చందు అకస్మాత్తుగా మరణించడంతో వారి కుటుంబ సభ్యులను తోటి స్నేహితులు పరామర్శించి 22100 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ చందు కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సతీష్, సామల శ్రీకాంత్, బీమారి శ్రీధర్, రాజబోయిన హరీష్, గంగవరం ప్రదీప్, వర్ష మధు తదితరులు పాల్గొన్నారు

## గుండాలలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ విజయవంతం




**గుండాల, జనవరి 12 (ప్రజా జ్యోతి):** గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని సోమవారం గుండాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.మండలంలోని యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ర్యాలీ విజయవంతంగా ముగిసింది.మండల ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గుండాల ఎస్సై తేజం రెడ్డి,ఎంపీడీవో చండీరాణి,ఎమ్మార్వో హరికృష్ణ,ఎంపిఓ సలీం, ఎంఈఓ అగ్గి రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం కప్ టార్చ్ ర్యాలీని విజయవంతం చేశారు.

## వ్యవసాయ రాయితీ యంత్రాల పంపిణీ

**- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**ఆలేరు జనవరి 12( ప్రజా జ్యోతి) :** రైతులు ఆదాయం పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మార్కెట్ యార్డులో యంత్రీకరణ రాయితీ యంత్రాల పంపిణీ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ఆధునిక యంత్రాల వినియోగంతో వ్యవసాయ ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. అనంతరం రైతులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డీఏవో వెంకటరామిరెడ్డి, రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త శ్రీలత, యాదగిరిగుట్ట ఏడిఏ శాంతి నిర్మల, ఆలేరు ఏ డి ఏ శ్రీనివాస్ గౌడ్, మండల తాసిల్దార్ ఆంజనేయులు ,కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మాజీ ఎంపీపీ అశోక్, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎజాస్,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, డైరెక్టర్లు కిష్టయ్య, యాదగిరి, మైసయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



### స్వామి వివేకానంద జయంతి

## వేడుకలు ఘనంగా నిర్వహించిన టిఆర్ఎస్



**ధర్పల్లి : జనవరి /12 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద యువకులకు మార్గదర్శకుడని వివేకానంద సన్యాసి ఆజన్మ బ్రహ్మచారి చికాగోలో జరిగిన ప్రపంచ మత సమ్మేళనంలో ఈయన ప్రసంగంతో భారతీయత హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాడు 1897లో రామకృష్ణ మిషన్ ప్రారంభించారు విశ్రాంతి లేకుండా శ్రమించడం వల్ల ఈయన ఆరోగ్యం దెబ్బతిని మెదడులోని రక్తనాళం చిట్లి 40ఎళ్ళు నిండకుండానే మరణించారు ఈయన జన్మదిన మైన జనవరి 12న భారత జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటున్నాం, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆయన నడిచిన మార్గమే యువతకు ఆదర్శమని అన్నారు చికాగో సభలో మన భారత్ తరపున ప్రతినిధిగా వివేకానంద వెళ్లి అక్కడ ఆయన ప్రసంగం మొదట్లో బ్రదర్స్ అండ్ సిస్టర్ ఆఫ్ అమెరికా అని సందేశం ఇవ్వడానికి మొదలు పెట్టగానే మూడు నిమిషాలు చప్పట్లతో మారుమయింది ఆయన ఆ చికాగో సభలో మాట్లాడుతూ ఉంటే గంటల తరబడి విన్నారు అలాంటి వ్యక్తి ప్రపంచానికి ఆదర్శం యువత మంచి అలవాట్లు నాడుచుకోవాలని ప్రతి యువతకు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు నల్ల హనుమంత్ రెడ్డి, కొట్టాల గంగారెడ్డి, అబ్దుల్ మజీద్, నజీర్, నరేందర్, నల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు దిశా నిర్దేశం చేసిన స్వామి వివేకానంద



**ధర్పల్లి: జనవరి /12 (ప్రజా జ్యోతి)** స్వామి వివేకనంద164వ జయంతి సందర్భంగా ధర్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. మైపాల్ యాదవ్ మాట్లాడుతూ చికాగోలో ఏర్పాటుచేసిన సభలో పాల్గొన్న ఆయా దేశాలు తమ ఉపన్యాసం ముగించేసరికి సమయం ఎక్కువ లేదని మన భారత్ ఇచ్చిన తక్కువ సమయంలో నమస్కారం అని మొదలుపెట్టిన తన ఉపన్యాసం అక్కడి పాల్గొన్న ప్రతినిధులకు అందంగా ఉ ఒడిపోయారు ఎందుకంటే ఆయన చెప్పిన ఆయన మాట్లాడుతున్న మాటలు వారిని మై మరిపించాయి అలాంటి నేతను ఈరోజు మనం గుర్తు చేసుకుంటున్నామని అన్నారు ఆ సభలో పాల్గొన్న విదేశీ వనిత నన్ను పెళ్లి చేసుకుంటావా అని వివేకానందుని అడగ ఎందుకు అని వివేకానందుడు ప్రశ్నించగా నీలాంటి తెలివైన కొడుకును కనాలనుంది అనీ ఆమె చెప్పిన వెంటనే ఎందుకు ఆలస్యం ఇప్పుడే నేను నీకు కొడుకునవ్వుతాను అని ఆమెకు సమాధానం ఇచ్చిన నేత మన వివేకానందుడు ఆ జన్మ బ్రహ్మచారి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షులు జిర్ర మహిపాల్, జనరల్ సెక్రెటరీలు సరిచేంద్ కర్రోల శ్రీకాంత్, సీనియర్ పాల్ది దాసు, సభావత్ రవీందర్, చిలక మహేష్, నల్ల పెంటన్న , విడిసి చైర్మన్ గంగాధర్, బీజేవైఎం అధ్యక్షులు రాజశేఖర్, అమృనాయక్, చిలకా నరేష్, జ్ఞానేశ్వర్, అశోక్ సమ్మెటి గంగాధర్, తిరుపతి ,రాజేశ్వర్, మురళి, ప్రభాకర్, నితిన్, కన్నా ,బొక్కల గంగాధర్, మనోజ్, నితిన్, సాయి తదితరులు పాల్గొన్నారు

### ధర్పల్లిలో వివేకానంద

## నూట అరవై నాలుగువ జయంతి



**ధర్పల్లి: జనవరి /12 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జయంతిని నూతనంగా ఎన్నిక అయిన గ్రామపంచాయతీ పాలకవర్గం వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ చలిమెల శ్రీనివాస్ మాట్లాడుతూ యువతకు ఆదర్శం అయిన వివేకానంద మార్గాన్ని ఎంచుకొని ఆయన బాటలో నడవాలని కోరారు హిందూ ధర్మం, సనాతన ధర్మ రక్షకుడిగా పేరొందిన వివేకానందుడు అమెరికా చికాగోలో జరుగుతున్న సభకు భారత ప్రతినిధిగా సభలో పాల్గొన్నారు సభ అయిపోయే సమయంలో భారత్ కు అవకాశం ఇవ్వగా ఆయన మాట్లాడుతూ మొదటగా బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా అనగానే మూడు నిమిషాల పాటు చప్పట్లు మారుమోగిపోయాయి ఆయనకు ఇచ్చిన తక్కువ సమయం అయినా ఎంతసేపు మాట్లాడినా అక్కడ ఉన్న సభ్యులు చిమ చిటుక్కుమనే సౌండ్ కూడా వినిపించేలాగా ఎక్కడి వారు అక్కడే కూర్చుండిపోయారు అలాంటి గొప్ప వ్యక్తి మన భారత దేశంలో పుట్టడం మనకు గర్వకారణం ఆయనను మనం మార్గదర్శకంగా తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, సొసైటీ మాజీ చైర్మన్ చిన్నారెడ్డి, చెలిమెల అజయ్,ప్రశాంత్, అబ్దుల్ హమీద్, మజీద్, చక్రపాణి, ప్రవీణ్, సనుగుల వినయ్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మాట్లాడటం సమాజసం కాదు



**కమ్మర్ పల్లి జనవరి 12,ప్రజా జ్యోతి** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యలో విలేఖరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి ,కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య హాజరై వారు మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం బాల్కొండ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి నియోజకవర్గానికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అయితే కమ్మర్ పల్లి మరియు ఇతర మండలాలనుండి కొందరు లబ్ధిదారులు బాల్కొండ దూరంగా ఉండడం వల్ల ఇంకా వేరే కారణాల వల్ల అట్టి కార్యక్రమానికి హాజరు కాలేకపోయారన్నారు. అలాంటి వారికి ప్రభుత్వ అధికారి ఎమ్మార్వో వారి కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేయవలసి ఉంటుంది కానీ అలా కాకుండా ఎమ్మెల్యే మళ్ళీ ఒకరోజు కార్యక్రమం ఏర్పాటు చేసి నేనే పంచుతాను అని చెప్పడం జరిగిందని అది సరైన పద్ధతి కాదని అది అహంకార వైఖరి అని అన్నారు. పేద కుటుంబాలకు వివాహం నిమిత్తం చేదోడు వాదోడుగా ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు ప్రభుత్వం అందించే సాయం పట్ల వాళ్ళు ఆశతో ఎదురుచూస్తారని అలా మంజూరైన చెక్కులను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా ఎమ్మెల్యే తన వద్దనే ఉంచుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు.బి అర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణలక్ష్మి చెక్కుల సంతకాలకు మరియు మంజూరైన చెక్కులు పంపిణీ చేసే సమయంలో కార్యకర్తలు లబ్ధిదారులనుండి బలవంతంగా డబ్బులు వసూలు చేశారని కానీ మా కాంగ్రెస్ పార్టీ హయంలో నిష్పక్షపాతంగా , నిస్వార్థంతో ఏ పథకాలైనా లబ్ధిదారులకు నేరుగా అందుతున్నాయన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన అహంకార వైఖరిని మానుకొని ప్రభుత్వ సాయం కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే




**ఆర్మూర్, జనవరి 12(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి,శాధిముబరక చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి పాల్గొన్నారు 96మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాధిముబారక డబ్బుల కోసం అప్లై చేసుకునే వారు దళారులను ఏ పార్టీ నాయకులకు డబ్బులు ఇవ్వన అవసరం లేదు అని ప్రభుత్వం ప్రతి ఆడపిల్ల పెళ్లి కి కొంత ఆర్థిక సహాయం చేయాలని ఉద్దేశంతో ఈ పథకం అమలు చేస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ సమన్వయం, శక్తి, క్రీడాస్ఫూర్తి ప్రతీక







**నిజామాబాద్ రూరల్: జనవరి, 12 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో మూడు రోజులుగా వాలీబాల్ లీగ్ 2026 పోటీలను నిర్వహిస్తున్నారు. సోమవారం సెమీఫైనల్ నిర్వహిస్తున్నారు. కొండాపూర్ గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ వాలీబాల్ సమన్వయం, శక్తి, క్రీడ స్ఫూర్తి ప్రతీక. వాలీబాల్ ఎప్పుడు నిర్వహించారు? ఎక్కడ నిర్వహించారు? అనే విషయం లో మాట్లాడుతూ.. వాలీబాల్ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన ప్రముఖ క్రీడ. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత, జట్టు సమన్వయాన్ని పెంపొందించే ఆటగా వాలీబాల్ ప్రత్యేక గుర్తింపు పొందింది. గ్రామీణ ప్రాంతాల నుంచి అంతర్జాతీయ వేదికల వరకు ఈ క్రీడ యువతను ఆకర్షిస్తూ ముందుకు సాగుతోంది.తక్కువ వ్యయంతో ఆడగలిగే వాలీబాల్ క్రీడ, ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుంది. పాఠశాలలు, కళాశాలలు, గ్రామీణ స్థాయిలో జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్లు యువ ప్రతిభను వెలికితీస్తున్నాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆటగాళ్లు రాణిస్తూ దేశానికి కీర్తి తెస్తున్నారు. యువతను మత్తుపదార్థాలు, చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉ ంచడంలో క్రీడల పాత్ర కీలకమని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాలీబాల్ లాంటి జట్టు క్రీడలను ప్రోత్సహిస్తే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బాటలు పడతాయని వారు సూచిస్తున్నారు. వాలీబాల్ క్రీడ మొట్టమొదటిసారిగా 1895 సంవత్సరంలో అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని మసాచు సెట్స్ హెూలియోక్ పట్టణంలో నిర్వహించబడింది. ఈ క్రీడను విలియం జి మోర్గాన్ అనే శారీరక విద్య ఉపాధ్యాయుడు రూపొందించారు. మొదట దీనికి “మింటోనేటు అనే పేరు పెట్టారు. తరువాత నెట్టు మీదుగా బంతిని వాలి చేస్తూ ఆడే విధానం కారణంగా దీనికి వాలీబాల్ అనే పేరు ప్రాచుర్యం పొందింది అని మానస శ్రీధర్ తెలిపారు.

### ఇస్రోజీవాడి గ్రామంలో దశల వారీగా

## రోడ్డు మరమ్మత్తులు చేసిన సర్పంచ్ చిందం మల్లేష్



**కామారెడ్డి రూరల్ జనవరి 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఆధ్వర్యంలో దశలవారికి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు గ్రామంలో ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతల వల్ల వాహనదారులు పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సర్పంచ్ వెంటనే స్పందించి మరమత్తు పనులను ప్రారంభించారు గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఉన్న పెద్ద గుంతలను మొరం వేసి పూడ్చడంతో పాటు పోచమ్మల ఆలయం సమీపంలో రహదారి దెబ్బతిన్న ప్రాంతంలో కూడా మొరం పోసి సరి చేశారు ఈ పనులను పాలకవర్గ సభ్యుల సమన్వయంతో సమర్థవంతంగా పూర్తి చేశారు గ్రామంలో రోడ్డు సమస్యల పరిష్కారానికి సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామికి పలక వర్గానికి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు ముఖ్యంగా పండుగలు శుభకార్యాల సమయంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ గ్రామ పాలకవర్గం నికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### ప్రీమియర్ లీగ్ మ్యాచ్లో ఐపీఎల్ స్పాన్సర్ గౌరు

## నవీన్ కుమార్ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో టీషర్ట్ లంచ్



**కామారెడ్డి రూరల్ జనవరి 12 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ఐపిఎల్ స్పాన్సర్ గౌరు నవీన్ కుమార్ టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో టీషర్ట లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా గ్రామ యువతతో పాటు క్రీడా అభిమానుల మధ్య ఉత్సవ భరిత వాతావరణం నెలకొంది ప్రీమియర్ లీగ్ మ్యాచ్ కు సంబంధించిన ప్రత్యేకంగా రూపొందించిన టీ షర్టులను నవీన్ కుమార్ ఆవిష్కరించి ఆటగాళ్లకు అందజేశారు ఈ క్రీడల ద్వారా గ్రామ యువత దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని క్రీడలు పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు ఇస్రోజీవాడి గ్రామంలో ఇలాంటి క్రీడ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని భవిష్యత్తులో యువతకు మరిన్ని క్రీడా అవకాశాలు కల్పించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని నవీన్ కుమార్ అన్నారు ప్రీమియర్ లీగ్ నిర్వహించిన కమిటీ సభ్యులు స్థానిక యువకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు క్రీడాభిమానులు యువకులు ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు

### వివేకానంద యూత్

## ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడోత్సవాలు





**బాన్సువాడ/(బీర్కూర్) ఆర్ సి జనవరి 12 (ప్రజా జ్యోతి)** కిష్టాపూర్ గ్రామంలో బీర్కూర్ మండల స్థాయి వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరిగినది వాలీబాల్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా కిష్టాపూర్ సర్పంచ్ బాన్సువాడ మనేవ్వ గంగోండ ఏఎస్ఐ అమ్మ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ ,వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎక్స్ సహకార సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ, ఎక్స్ ఎంపిటిసి అంజయ్య, మంద గంగాధర్ ,కానూరు భరత్ కుమార్ ,వార్డు మెంబర్స్ బీరుగొండ , కుమ్మరి విటల్, మంద శ్రీనివాస్, హనుమ గౌడ్, ఎంగయి సత్యం ,హనుమ గౌడ్ , నీరుడి శ్రీనివాస్, కటికమ్మ దినేష్ ,రవీందర్ జెట్టి, శ్రీధర్ జెట్టి, శ్రీకాంత్ గౌడ్ ,గంజాయి మహేందర్, సాయ గౌడ్ ,వివేకానంద యూత్ ఆర్గనైజర్స్ కిరణ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## కల్లు దుకాణం తరలించాలని కాలనీవాసుల వినతి



**బాన్సువాడ ఆర్ సి జనవరి 12 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడ అంగడి బజార్ ప్రాంతంలో ఉన్న కల్లు దుకాణం కారణంగా కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్లు తాగేందుకు వచ్చే కొందరు మద్యం మత్తులో బహిరంగంగా ప్రవర్తిస్తూ ఇండ్ల ముందు మలమూత్ర విసర్జన చేయడం, న్యూసెన్స్ సృష్టించడం వల్ల మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. కాలనీలో ప్రశాంత వాతావరణం దెబ్బతింటోందని, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన కాలనీవాసులు సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని కల్లు దుకాణాన్ని ఇతర ప్రాంతానికి తరలించాలని కోరారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఓటర్ తుది జాబితా విడుదల

– కమిషనర్ శ్రీహరి రాజు



**బాన్సువాడ ఆర్ సి జనవరి 12(ప్రజా జ్యోతి)** బాన్సువాడ పురపాలక సంఘం బాన్సువాడలో వార్డ్ వారిగా పోటో ఓటరు తుది జాబితా పబ్లికేషన్ చేయడము జరిగిందనీ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహర్రాజు తెలిపారు.

## నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్



**బాన్సువాడ/(బీర్కూర్) ఆర్ సి 12 జనవరి( ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండల కేంద్రంలోని 12 ఒ13వార్డ్ లో నీటి సమస్యఉండడంతో కాలనీ లోని బోరు పూడ్చుక పోగా తీవ్ర నీటి సమస్య ఎదుర్కొంటున్న కాలనీ వాసులు సర్పంచ్ దృష్టి కి తీసుక వెళ్లగా వెంటనే స్పందించి బోరు ను రిపేర్ చేయించడం తో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ తేజ ఈవోగంగాధర్, వార్డ్ మెంబర్ ఆకుల నవీన్, దుంపల రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### బిబీపేట వాసవి క్లబ్‌కు

## “బెస్ట్ మోటివేటర్ అవార్డు”

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 12** సోమవారం రోజున కామారెడ్డి లక్ష్మీదేవి గార్డెన్స్ లో జరిగిన కామారెడ్డి రక్తదాతల సమూహ 19వ వార్షిక సమావేశంలో భాగంగా వాసవి క్లబ్ బిబిపేట



కు రక్తదాన శిబిరాన్ని విజయ వంతంగా నిర్వహిం చినందుకు గాను బెస్ట్ మోటివేటర్ అవార్డును ప్రధానం చేయడం జరిగింది అని తెలిపారు. రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్ మరియు ప్రధాన కార్యదర్శి నీల బాలచంద్రశీ గారు, అంతర్జాతీయ వాసవి ఫెడరేషన్ రాష్ట్రీయ అధ్యక్షుడు మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ చేతుల మీదుగా బీబీపేట వాసవి అధ్యక్షులు మురికి శ్రీనివాస్ కు ఇట్టి పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మురికి శ్రీనివాస్,కార్యదర్శి రెడ్డిశెట్టి శ్రీనివాస్ ,జోన్ చైర్మన్ తోడుపునూరి నాగభూషణం, మాజీ రీజన్ చైర్మన్ తాటిపల్లి రమేష్ మరియు అర్వపల్లి రమేష్, బాశెట్టి వెంకటేశం మరియు తదితరులు పాల్గొన్నారు.

### హాస కొత్తూరులో స్వామి

## వివేకానంద జయంతి



**కమ్మర్‌పల్లి జనవరి 12,ప్రజా జ్యోతి** కమ్మర్‌పల్లి మండల. హాస కొత్తూరు గ్రామం లో మహిళా సంఘము ఆధ్వర్యంలో నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులకు సన్మాన కార్యక్రమం



ఏర్పాటు చేయడం జరిగింది. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని గ్రామములో వున్న వివేకానంద విగ్రహం వద్ద పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి ,ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్,పాలక వర్గం సభ్యులందరూ,పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్, మహిళ సంగం సీసీ అలేఖ్య,అధ్యక్షులు మరియు మహిళా సంగం సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా స్వామి వివేకానందుడి జయంతి



**ములుగు,జనవరి 12 (ప్రజా జ్యోతి)** సనాతన భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్పతత్వవేత్త,నిత్య చైతన్య మూర్తి,స్ఫూర్తి ప్రదాత, భయం లేనివారు,ఆత్మవిశ్వాసంతో ఉన్నవారు జీవితంలో గొప్ప విజయాలు సాధించగలరంటూ యువతలో చైతన్య శక్తిని నింపి తట్టి లేపిన తత్వవేత్త స్వామి వివేకానంద కాగా ఆయన జయంతి ని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకునే ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలోని కొక్కొండ గ్రామ ఒకటవ వార్డు మెంబర్ అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. దేశాభివృద్ధికి ఆయన చూపిన మార్గాన్ని నేటి యువత ప్రతి ఒక్కరు అనుసరించి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరుతూ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్,వాసు గౌడ్,బాబు,భరత్,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడు యువతకు ఆదర్శం

– సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్



**చిన్నకోదూరు,జనవరి12, (ప్రజా జ్యోతి):-** యువతకు ప్రేరణగా నిలిచిన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహానికి సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉమేష్ చంద్ర పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు వివేకానంద బోధనలు ఎప్పటికి మార్గదర్శకమని, ఆయన చూపిన బాటలో నడుచుకుని వివేకానందుడి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం తో పాటుగా గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో గ్రామపంచాయతీ
# ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం





**కొమురవెల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి):-** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొమురవెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలోని చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామంలో ప్రతి వార్డులో నివసించే ప్రజలు తప్పనిసరిగా పారిశుధ్య నియమాలు పాటించాలని సర్పంచ్ సూచించారు. మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు, కీటకాలు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలిపటాలు ఎగరవేసే
# సమయంలో తగు జాగ్రత్తలు తప్పనిసరి

– పిల్లలు చైనా మాంజా వాడొద్దు
– గుండె జబ్బుతో ఉన్నవాళ్లు చలికాలంలో బయటకు రావద్దు
– ఆసుపత్రి సూపర్డెంట్ హేమరాజ్ సింగ్



**దుబ్బాక , జనవరి 12( ప్రజా జ్యోతి):** గాలిపటాలు ఎగరేసే సమయాల్లో తగు జాగ్రత్తలు తప్పనిసరి అని దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రి సూపర్డెంట్ హేమరాజ్ సింగ్ తెలిపారు. సోమవారం ఆసుపత్రి ఆవరణలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సెలవు దినాలు కావడంతో చిన్నారులు, విద్యార్థులు, యువత గ్రామాల్లో గాలిపటాలు ఎగరవేస్తారని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గాలిపటాలు పెద్ద పెద్ద భవనాలు ఎక్కి ఎగరేసే సమయంలో, విద్యుత్ తీగల వద్ద ప్రమాదాలకు ఆస్కారం ఉండడంతో మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను వాడవద్దని సూచించారు. చైనా మాంజా వల్ల ఎంతోమంది ద్విచక్రవాహనదారులు, పిల్లలు తీవ్ర గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా చలి తీవ్రత పెరగడంతో వృద్ధులు, చిన్నారులు ఉదయం వేళ అవసరమైతేనే బయటకు రావాలని, అస్తమా, గుండెజబ్బు సమస్యలు ఉన్నవాళ్లు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట మండలంలో రైతు వేదికలో ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ ముందుగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన ఉత్సవ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బోధనలు, దార్శనికతను స్ఫూర్తిని నింపుకోవాలని తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని కలెక్టర్ అన్నారు. జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం వంటి వివేకానందుడి ఆశయాలను యువతలో ప్రచారం చేయాలన్నారు. యువతలోని ప్రతిభను వెలికితీసి, వారిలో మానవత్వానికి సేవ చేయాలనే స్ఫూర్తిని నింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, షాకీర్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశ యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

– యువతను చైతన్యవంతం చేసిన గొప్ప వ్యక్తి – ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు
– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్





**దుబ్బాక ప్రతినిధి, జనవరి 12 (ప్రజా జ్యోతి):-** తన బోధనల ద్వారా భారతదేశ యువతను చైతన్యవంతం చేస్తూ దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు. దుబ్బాక లో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు దొరగొళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ మాట్లాడుతూ... భారతజాతి గొప్పదనాన్ని, సంస్కృతిని ప్రపంచ దేశాలకు తెలిపిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు .ప్రపంచ దేశాలు భారత్ ను చిన్న చూపు చూస్తున్న సమయంలో భారత్ యొక్క గొప్పదనాన్ని సంస్కృతి, సాంప్రదాయాలని ప్రపంచ దేశాల ముందు చాటి చెప్పి, చికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానంద చేసిన ప్రసంగం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించిందని గుర్తు చేశారు. ప్రపంచ సర్వమత సమ్మేళనంలో వివిధ మతాలకు సంబంధించిన ప్రముఖులు ఎప్పుడూ ఇవ్వని విధంగా సందేశాన్ని అందించి ప్రపంచం ఒక వసుదైక కుటుంబం అని స్వామి వివేకానంద చాటి చెప్పి, వివిధ దేశాల మన్ననలు పొందారని ఇది మన దేశానికి గర్వకారణమన్నారు. మన దేశం సంస్కృతి సాంప్రదాయాలు, పద్ధతులను ఎలుగెత్తి చాటిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేశ ప్రజలు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలతో ఎక్కడా తీసిపోలేదని, విశ్వగురువుగా భారతదేశం ఉందన్న విషయాన్ని మనమందరం గుర్తెరగాలని వారు ఉద్ఘాటించారు. 39 సంవత్సరాల వయసులోనే మరణించాడని అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని" జాతీయ యువజన దినోత్సవం" గా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్ ఎన్ చారీ, సుభాష్ రెడ్డి, మట్ట మల్లారెడ్డి, సుంకోజు ప్రవీణ్, గాజుల భాస్కర్, రమేష్ రెడ్డి, బావాజీ రాజేష్, కారంకంటి రాజు,పెంటం కిషన్ , రమణారెడ్డి , దేవుని ఉపేందర్, పల్లె మనోజ్ కుమార్, గవ్వల రమేష్, ఆకుల నరేష్, బెల్లె సంజీవులు , మరాఠీ బాబు, కారంపూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో తుది ఓటర్ జాబితా ప్రకటన

– మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ వెల్లడి




**దుబ్బాక ప్రతినిధి జనవరి 12 (ప్రజా జ్యోతి):-** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో ఫోటోలతో కూడిన ఓటరు తుది జాబితాను ప్రకటించినట్లు మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో , కార్యాలయ సిబ్బందితో కలిసి తుది ఓటర్ జాబితాను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గతంలో ప్రకటించిన ముసాయిదా ఓటర్ జాబితాలో వచ్చిన 286 అభ్యంతరాలను సవరించి, తుది ఓటర్ జాబితాను ప్రకటించడం జరిగిందన్నారు. దుబ్బాక మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డుల్లో మొత్తం ఓటర్లు 21,341 కాగా వారిలో పురుషులు 10,224, మహిళా ఓటర్లు 11,117 మంది ఉన్నట్లు తెలిపారు. నేడు ప్రకటించినది తుది ఓటరు జాబితా కావడంతో దానిలో ఎలాంటి మార్పులకు, చేర్పులకు అవకాశం ఉండదని తెలిపారు. ఇదే ఓటరు జాబితాతో మున్సిపల్ లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలంతా తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ అధ్యాత్మికకు ప్రతీక స్వామి వివేకానంద

– భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు
– ఆవాలు, ఎర్రపప్పుతో గజ్వేల్‌లో అద్భుత చిత్రం ఆవిష్కరణ

**రాయపోల్, జనవరి 12 (ప్రజా జ్యోతి):-** భారతీయ ఆధ్యాత్మిక ప్రతీక స్వామి వివేకానంద అని స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని వినూతన ఆలోచనతో ఆవాలు, ఎర్రపప్పు గింజలను ఉపయోగించి స్వామి వివేకానంద చిత్రాన్ని అత్య అద్భుతంగా చిత్రించి సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాలు అర్పించారు సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక రామకోటి రామరాజు గారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివేకనందుడు ప్రపంచానికి హైందవ ధర్మాన్ని పరిచయం చెసిన మహెూన్నతమైన దేదీప్తమైన వ్యక్తి, నవభారతం వైపు యువతను నడిపించిన స్ఫూర్తిప్రదాత అన్నారు. చావు బతుకులు ఎక్కడో లేవు ధైర్యంలోనే బతుకు ఉంది, భయంలోనే చావు ఉంది. అన్న ఆయన మాటలు మార్గదర్శకమని వివేకానంద చూపిన బాటలో నడవాలన్నారు.




## పెద్ద శంకరంపేటలో
# జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం

– 86 దరఖాస్తులు స్వీకరణ – మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట్ మండలంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం కలెక్టర్ ఆధ్వర్యంలో 86 దరఖాస్తులు కలెక్టర్ రాహుల్ రాజ్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక గా ప్రజల చెంతకే ప్రజావాణి, కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట మండలంలో రైతు వేదికలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మండలంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికై మండల స్థాయి అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల దూరాభారాలను తగ్గించి, ఎక్కడ సమస్యను అక్కడే పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి ప్రజావాణికి హాజరై శంకరంపేట మండలంలో వివిధ సమస్యలపై ప్రజావాణిలో కలెక్టర్కు విన్నవించడం జరిగింది. పెద్ద శంకరంపేట మండలంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్టు చెప్పారు.... ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో షాకీర్, మండల అధికారులు పెద్ద శంకరంపేట్ మండలంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం
# లబ్ధిదారులకు మాఫీ పత్రాల పంపిణీ

– మండల సర్పంచ్ పురం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్



**కౌడిపల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి):** కౌడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ భవనంలో ఇందిరమ్మ గృహజ్యోతి పథకం కింద లబ్ధిదారులకు మాఫీ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు గృహజ్యోతి మాఫీ పత్రాలను తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గి ఆర్థిక ఊరట కలుగుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మురళి నాయక్, మక్బూల్, లక్ష్మీ, శరత్ కుమార్, ప్రశాంత్ ఎలక్ట్రికల్ ఏఈ యాదగిరి తమ్మిశెట్టి వెంకటేశ్వరరావు బచ్చలి నాగరాజ్ కిషోర్ గౌడ్ వడ్ల శీను పవన్ జాక్కిభయ్ కారోబార్ ఎల్లం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బాపురెడ్డి సేవలు అమూల్యం



**చిన్నకోదూరు, జనవరి12, (ప్రజా జ్యోతి):-** చిన్నకోదూరు గ్రామ పంచాయతీకి దూది బాపురెడ్డి చేసిన సేవలు అమూల్యమని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. అనారోగ్య కారణాలతో ఇటీవల బాపురెడ్డి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం గ్రామానికి చెందిన రెడ్డి రాజిరెడ్డి తల్లి ఆదివారం నాడు మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజేశ్వర్ రెడ్డి వెంట కుండె తిరుపతి, బట్టు వంశీ,మహేష్ తదితరులు ఉన్నారు.

## యువతకు
# స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానందుడు

-మత్తు పదార్థాలకు దూరంగా యువత
– ఆరోగ్యకర జీవనశైలితో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి
– అదనపు కలెక్టర్ పాండు






**సంగారెడ్డి, జనవరి 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానందుడి బోధనలు ఎంతో ప్రేరణనిస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు అన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలోని స్వామి వివేకానంద విగ్రహానికి అదనపు కలెక్టర్ పాండు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం, బాధ్యతాభావం పెంపొందించాలనే ఉద్దేశం ఉందన్నారు. వివేకానందుడు యువతను లక్ష్యంగా చేసుకుని చెప్పిన సందేశాలు నేటి సమాజానికి మరింత ఉపయోగకరమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం, బాధ్యతాభావం పెంపొందించాలనే ఉద్దేశం ఉందన్నారు. వివేకానందుడు యువతను లక్ష్యంగా చేసుకుని చెప్పిన సందేశాలు నేటి సమాజానికి మరింత ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడంలో నైతిక విలువలు, బాధ్యతా భావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు .కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, శారీరక, మానసిక దృఢత్వంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా ఘనంగా ముగ్గుల పోటీలు

– చిన్నారులతో సంక్రాంతి సందడి చేసిన డాక్టర్ అనిల్ కుమార్ – లిసర్పంచ్ నాగమణిని సన్మానించిన డాక్టర్ సాబ్





**యాలాల్ జనవరి 12 ప్రజాజ్యోతి :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లక్ష్మీనారాయణపూర్ గ్రామంలో సోమవారం ముగ్గులు పతంగుల పోటీలను పుట్టిన గ్రామంలో లక్ష్మీనారాయణ పూర్ గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీ చిన్నారులకు పతంగులతో ముందస్తు సంక్రాంతి చిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు, యువ తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలలో సంప్రదాయంతో పాటు ఆధునిక శైలిలో ఆకట్టుకునే ముగ్గులు, పతంగులు గంగిరెద్దుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోటీలో పాల్గొనగా, ప్రథమ బహుమతిని శిరీష ద్వితీయ బహుమతి వరలక్ష్మి తృతీయ బహుమతిని అనూష గెలుచుకున్నారు. విజేతలకు ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ నాగమణి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజావర్ధన్ రెడ్డి అడ్వకేట్ ఉపాధ్యాయులు నర్సిరెడ్డి అంగన్వాడి టీచర్ రాజలక్ష్మి యూత్ నరేష్ హరికృష్ణ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ సర్కార్

## తాండూరులో ముగిసిన పోరు యాత్ర



**తాండూరు జనవరి 12 ప్రజా జ్యోతి :** కేంద్రంలోని బీజేపీ సర్కార్ కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రవేశపెట్టి కార్మికులను అభాసు పాలు చేసే కుట్ర చేస్తుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పద్మశ్రీ గుర్తు చేశారు. పోరు యాత్ర ముగింపులో భాగంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ మాట్లాడుతూ శ్రమశక్తి నీతి 2025 పేరుతో కార్మిక విధానాన్ని ప్రకటించిన కేంద్రం కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కోరలు లేని లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మిక విధానాన్ని ప్రవేశపెట్టాల నుకుంటే ముందుగా యూనియన్ ప్రభుత్వం కేంద్ర కార్మిక సంఘాల భాగస్వామ్యంతో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహించేదని గుర్తు చేశారు. ప్రస్తుతం అలాంటి ప్రయత్నం ఏమి చేయకపోగా కనీసం కేంద్ర కార్మిక సంఘాలను కూడ సంప్రదించకుండా అప్రజాస్వామికంగా దొడ్డిదారిన కార్మిక చట్టాలను తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తపరిచారు . పార్లమెంట్ లో కనీసం చర్చ లేకుండానే కార్పొరేట్ల ప్రయోజనాల కోసం చట్టాలను సవరించి కార్మిక వర్గ హక్కులను హరించారని చెప్పారు. 8 గంటల పని, మరో ఎనిమిది గంటల వినోదం, ఎనిమిది గంటల విశ్రాంతి అనే నినాదాన్ని తొలగించి 12 గంటలకు పని దినాలను పెంచి కార్మికులకు విశ్రాంతి వినోదాన్ని లేకుండా చేసిందని విమర్శించారు. మూడు షిఫ్టుల స్థానంలో డే షిఫ్ట్, నైట్ షిఫ్ట్ వచ్చి చేరాయని అన్నారు. ఇంట్లో పిల్లలు నిద్ర లేవకమునుపే డ్యూటీకి బయలుదేరే బానిస సమాజంలోకి మరోసారి కార్మిక వర్గాన్ని తీసుకెళ్లారని విమర్శించారు. కాంట్రాక్టు వ్యవస్థను,వలస కార్మికులను పెంచి పోషిస్తూ కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం కూడ చెల్లింపుల చట్టంలో లేకుండా చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణకై వచ్చే నెల ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు యు బుగ్గప్ప , జిల్లా కార్యదర్శి యం వెంకటయ్య,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. మైపాల్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య, సీసీఐ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి శరణప్ప అంగన్వాడి యూనియన్ తాండూర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు బాలమణి, కార్యదర్శి బేబీ అంగన్వాడీ టీచర్స్ రామంజమ్మ, శశికళ, విజయలక్ష్మి, సరస్వతి, సవిత, అన్నపూర్ణ, తాండూర్ మున్సి పల్ కార్మికుల యూని యన్ వర్కింగ్ ప్రెసిడెం ట్ నరేష్, గ్రామపంచా యతీ కార్మికులు నర్సిములు, వెంకటప్ప, శాంతమ్మ, కిష్టప్ప, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ సర్కార్

## లియువతకు మార్గదర్శి స్వామి వివేకానందుడు




**యాలాల్ జనవరి 12 ప్రజా జ్యోతి :** భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక చరిత్రలో స్వామి వివేకానందుడు ఒక మహానుభావుడు. 1863 జనవరి 12న కలకత్తాలో జన్మించిన ఆయన,రామకృష్ణ పరమహంసుల శిష్యుడిగా ఆధ్యాత్మిక జ్ఞానంతో పాటు మానవ సేవనే పరమ ధర్మంగా భావించారు. 1893లో అమెరికాలోని చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభలో ఆయన చేసిన ప్రసంగం భారతదేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పింది. "సోదరులారా, సోదరీమణులారా" అని ఆయన పలికిన మాటలు ప్రపంచాన్ని ఆకట్టుకున్నాయి. ఆ ప్రసంగం ద్వారా భారతీయ తత్వశాస్త్రం, వేదాంతం, సహన భావనలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. యలల్ మాజీ సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అనంతయ్య జ్ఞాపకార్థం సందర్భంగా క్రీడలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. స్వామి వివేకానందుడు యువతకు ఆత్మవిశ్వాసం, శ్రమ,కర్తవ్య నిబద్ధతను బోధించారు. "లేచిపోండి, లక్ష్యాన్ని చేరేవరకు ఆగకండి" అన్న ఆయన మాటలు నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయి. విద్య, సేవ, దేశభక్తి అనే విలువలను ఆయన తన జీవితంతోనే చాటిచెప్పారు. రామకృష్ణ మిషన్ స్థాపన ద్వారా విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలకు ఆయన బలమైన పునాది వేశారు. స్వామి వివేకానందుని ఆలోచనలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో యాలల్ సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి అగ్గనూర్ మాజీసర్పంచ్ భీమప్ప యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అగ్గనూర్ ఉపసర్పంచ్ వెంకటయ్య వార్డు సభ్యులు యువజన సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాల ద్వారా కార్మికహక్కులను రక్షించుకుందాం. సిఐటీయూ



**యాలాల్ జనవరి 12 ప్రజాజ్యోతి :** యాలాల మండల కేంద్రం లో పోరు యాత్ర కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప అధ్యక్షత వహించడం జరిగింది. కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారా కార్మిక వర్గ హక్కులను పరిరక్షణ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పద్మశ్రీ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్రంలోని స్థానిక కార్మిక నాయకులతో కలిసి పోరుయాత్ర కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ.... శ్రమశక్తి నీతి 2025 పేరుతో మోడి ప్రభుత్వం కార్మిక విధానాన్ని ప్రకటించి, కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కోరలు లేని లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని విమర్శించారు. కొత్త కార్మిక విధా నాన్ని ప్రవేశపెట్టాలనుకుంటే ముందుగా యూనియన్ ప్రభుత్వం కేంద్ర కార్మిక సంఘాల భాగస్వామ్యంతో ఇండియన్ లేబర్ కాన్ఫ రెన్స్ నిర్వహించేదని, ఇప్పుడు అలాంటి ప్రయత్నం ఏమి చేయక పోగా కనీసం కేంద్ర కార్మిక సంఘాలను సంప్రదించకుండా అప్ర జాస్వామికంగా దొడ్డిదారిన కార్మిక చట్టాలను తీసుకొచ్చిందని విమ ర్శించారు. పార్లమెంట్లో కనీస చర్చ లేకుండా కార్పొరేట్ల ప్రయోజ నాల కోసం చట్టాలను సవరించి కార్మిక వర్గ హక్కులను హరించా రని విమర్శించారు. 8 గంటల పని దినం, ఎనిమిది గంటల వినో దం, ఎనిమిది గంటల విశ్రాంతి అన్న నినాదాన్ని తొలగించి 12 గంటలకు పని దినాలను పెంచి కార్మికుల విశ్రాంతి వినోదాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. మూడు షిఫ్టుల స్థానంలో డే షిఫ్ట్, నైట్ షిఫ్ట్ వచ్చి చేరాయని, ఇంట్లో పిల్లలు నిద్ర లేవక ముందే డ్యూటీకి బయలుదేరే బానిస సమాజంలోకి కార్మిక వర్గాన్ని తీసు కెళ్లారని విమర్శించారు. కాంట్రాక్టు వ్యవస్థను,వలస కార్మికులను పెంచి పోషిస్తూ కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, వేతన చెల్లింపుల చట్టం లేకుండా చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణకై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, కే.శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. మైపాల్,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య,కేవీపీస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య, మండల ఇంచార్జి నర్సిములు,వివిధ రంగాల కార్మికులు మాణిమల, మంజుల, ఆరిఫ్, శివకుమార్, ఆనందం, శ్రీనివాస్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడి జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని సమసమాజ స్థాపనకు కృషిచేయాలి

## సర్పంచ్ బండ విష్ణువర్ధన్ రెడ్డి



**మోమిన్ పెట్. జనవరి 12 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో ఉన్న వివేకానంద జయంతి సోమవారం నాడువేడుకలను బస్టాండ్‌లో గల విగ్రహానికి పూలమాలలు వేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతలో వ్యక్తిగతంగా తమలో ఉన్న ప్రతిభను గుర్తించుకోలేక చెడుమార్గాల అన్వేషణలో కొట్టు మిట్టాడుతున్నార న్నారు. చెడు మార్గాల ద్వారా సమజానికి చేటుగా మా రి అటు తల్లితండ్రులకు మానసిక క్షోభను మిగుల్చుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి మనిషిలో మం చి, చెడులు ఉంటాయన్నారు. కుళ్ళిపోయిన ఆహారాన్ని ఏవిధంగా త్యజిస్తామో, అదేవిధంగా ప్రతి మనిషిలోని చెడు భావనలు విడనాడి మంచి మార్గంలో నడిచేందు కు కంకణబద్ధులు కావాలన్నారు. తద్వారా సమాజానికి, తల్లితండ్రులకు మంచిపేరు తెచ్చినవారవుతారన్నారు. వివేకానందుడు సమాజ హితం కోసం, మతసామ రస్యం, యువకులు దాగిఉన్న ప్రతిభను గుర్తించి వారిని ఆదిశగా ప్రోత్సహించేవారని స్వామీజి పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ వివేకానందుడి మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారూ. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సయ్యద్ అస్లాం. వార్డు సభ్యులునీలి శ్రీనివాస్. ఉపాధ్యాయుడు రమేష్. హనుమాన్,. శివసేన. గణేష్.శివాజీ. సహారా యువజన సంఘాల సభ్యులు శివారెడ్డి. రవి. అచ్యుత్ గౌడ్. వెంకట్. నరేష్. రమేష్. భాను ప్రసాద్. మనీ వర్ధన్ రెడ్డి. రవికుమార్. హర్షవర్ధన్ రెడ్డి. అమరేందర్ రెడ్డి. మల్లేశం. సత్యనారాయణ. ప్రభు. రవీందర్. రమేష్. మానెయ్య. నర్సింలు. గౌస్.పర్శరాములు. పరమేశ్వర్ రెడ్డి. మల్లేశం. శ్రీనివాస్.శ్రీకాంత్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లిలో ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

**భారత ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడు**
**– బానుక నర్మద మల్లికార్జున్**



**బోయినపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :** భారత యువతకు చిరంతన ప్రేరణగా నిలిచిన మహనీయుడు స్వామి వివేకానంద 163వ జయంతిని బోయినపల్లి లోని స్వామి వివేకానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వామి వివేకానంద కేవలం ఒక సన్యాసి మాత్రమే కాకుండా భారత ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడని ఆమె అన్నారు. 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మతాల సభలో ఆయన చేసిన చారిత్రాత్మక ప్రసంగం భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపును తీసుకువచ్చిందని గుర్తు చేశారు. "లేచి నిలబడండి, లక్ష్యాన్ని చేరేవ రకు ఆగకండి", "బలం నా మతం", "నిన్ను నువ్వు నమ్ము" వంటి స్వామీజీ సందేశాలు ఈనాటికీ యువతకు మార్గదర్శకంగా నిలుస్తు న్నాయని పేర్కొన్నారు. యువత జ్ఞానం, సేవ, శీలం అనే విలువలతో జీవిస్తూ ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకోవా ల్సిన అవసరం ఉందని వక్తలు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద గారి ఆదర్శాలను జీవితాల్లో ఆచరణలో పెట్టడమే ఆయనకు మనం చేసే నిజమైన నివాళి అని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల శ్రీనివాస్ రెడ్డి, జ్ఞాన్ ప్రకాశ్, శశిధర్ యాదవ్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చెంగోల్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

– నేటి యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద
– గ్రామ సర్పంచ్ నర్సమ్మ



**తాండూరు జనవరి 12 (ప్రజా జ్యోతి) :** తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నర్సమ్మ, పలువురు గ్రామ పెద్దలు హాజరయ్యారు. స్వామి వివేకానందుని విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ నర్సమ్మ, పలువురు యువకులు పెద్దలు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానం దుడిని మార్గదర్శకుడిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందినారు. యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించి దేశభక్తి, సేవా భావం కల్గి ఉండే విదంగా అనేక సూచనలు చేశారని చెప్పారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు వెళ్లిన ఎంతోమంది యువత ఉన్నత స్థాయికి ఎదిగారని చెప్పారు. తత్వశాస్త్రం, ఆధ్యా త్మికతపై ఆసక్తి చూపడంతో శ్రీ రామకృష్ణ పరమహంసను గురువుగా స్వీకరించి ఆధ్యాత్మిక మార్గంలో అడుగుపెట్టారని గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి, ధర్మం, యువశక్తి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అని పేర్కొన్నారు. రామకృష్ణ మఠం, మిషన్‌ను స్థాపించి సేవా కార్యక్రమాలకు జీవం పోశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ యం అనితా,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

– ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి
– పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**పరిగి, జనవరి 12 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఆసుపత్రి కమిటీ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆసుపత్రి నిర్వహణ, రోగులకు అందుతున్న సేవలు, సదుపాయాలపై అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రూ.27 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే టిఆర్ఆర్ స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనకు జాతీయ స్థాయిలో చోటు...

– రాష్ట్ర స్థాయి సైన్స్ఫెయిర్‌లో శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ విద్యార్థిని ప్రతిభ.
– జాతీయ స్థాయికి ఎంపిక






**బాలాపూర్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** ఈనెల 7 నుండి 9వరకు కామారెడ్డి జిల్లాలో జరిగిన 53వ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్లో లాడ్స్ విద్యా సంస్థల అనుబంధ పాఠశాల అయినటువంటి గుర్రంగూడ లోని శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ విద్యార్థిని దేవెళ్ల జయశ్రీ సత్తా చాటారు. సైన్స్ ఉపాధ్యులు డి.శివకుమార్ ప్రోత్సాహంతో సీనియర్ విభాగంలో స్మార్ట్ క్రేడిల్ బేబీ మానిటరింగ్ సిస్టం ప్రాజెక్ట్ ను జయశ్రీ రూపొందించగా రాష్ట్రంలో ప్రధమ బహుమతి కైవసం చేసుకోవడమే కాకుండా ప్రదర్శించిన 1700 ప్రాజెక్ట్‌లో ఈ ప్రాజెక్ట్ ను నేరుగా జాతీయ స్థాయికి ఎంపికచేశారు.

వీరికి కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి చేతులమీదుగా జాతీయ స్థాయి ఎంపిక పత్రం, రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతులు ప్రదానం చేశారని ఆ పాఠశాల చైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారిని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా డిస్ట్రిక్ట్ సైన్స్ అధికారి, మండల విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్ గౌడ్, ప్రిన్సిపల్ పి.శివానిలు ప్రాజెక్టు నిర్వహణకు ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయులు డి.శివకుమార్‌ని విద్యార్థిని డి జయశ్రీ ని అభినందించారు.

# నేడు యంత్ర పరికరాలు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

– వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఆవిష్కరణ



**యాచారం, జనవరి 12 (ప్రజాజ్యోతి) :** రైతులకు తమ వ్యవసాయం మరింత ఉపయుక్తంగా ఉండేలా వ్యవసాయానికి దోహదపడే యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రవినాథ్ తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఇబ్రహీంపట్నం డివిజన్ ఆధ్వర్యంలో నేడు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా రైతులకు వ్యవసాయ పరికరాలు, యంత్రాల పంపిణీ చేయనున్నట్లు రవినాథ్ చెప్పారు. యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, రైతులంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

– ఘనంగా వివేకానంద స్వామి 163వ జయంతి



**యాచారం, జనవరి 12 (ప్రజాజ్యోతి):** ఈ తరం యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ బోడ కృష్ణ, ఉపసర్పంచ్ వన్నవాడ రవీందర్ రెడ్డి చెప్పారు. యువతకు మార్గదర్శకంగా నిలిచిన మహనీయుడు స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా సోమవారం సింగారంలో సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద బోధనలు యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశి క్షణ, దేశభక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. నేటి యువత విద్య, క్రీడలు, సమాజ సేవలో ముందుండి గ్రామం, దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వార్డు సభ్యులు జంగయ్య యాదవ్, జగదీష్, మాజీ ఉప సర్పంచ్ చింతపల్లి వరప్రసాద్ రెడ్డి, శ్రీశైలం, మాధవ్, శివ రెడ్డి, యువజన సంఘ సభ్యులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలు

జగిత్యాల టౌన్,జనవరి 12,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని స్వామి వివేకానంద స్టేడియం లో జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి



వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద స్వరం శతాబ్దం దాటిన నేటికీ ఆ మాటలు యువకుల హృదయంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ బాధ్యులు మహేష్ శ్రీనివాస రెడ్డి రాజేష్ రాజగోపాల్ బొమ్మ కంటి శ్రీనివాస్ భూపాల్ రావు రత్నాకర్ రావు రాజేందర్ రావు హరీష్ సిహెచ్ పి శ్రీనివాస్ దేవేందర్ శ్రీనివాస్ ఆత్మ చరణ్ రావు అశోకరావు వేణుగోపాల్ అనిల్ రావు గంగారెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, జనవరి 12,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణ నలంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులు తయారు చేసిన తినుబండా



రాలు, స్వీట్ల ను పరిశీలించి విద్యార్థులను అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్,నలంద రామకృష్ణ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ రామకృష్ణ, జంబర్తి రాజ్ కుమార్ చెట్పల్లి సుధాకర్ వైస్ ప్రిన్సిపాల్ సురేష్ అధ్యాపకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్, జనవరి 12 ( ప్రజా జ్యోతి ):
సుల్తానాబాద్ పట్టణంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించగా, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ... తన బోధనలతో భారతదేశ ఔన్నత్యాన్ని



విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పి యువతను మేల్కొల్పిన దార్శనికుడు వివేకానందుడని కొనియాడారు. ఆయన జీవిత గాథను ప్రతి భారతీయుడు, ముఖ్యంగా యువత తప్పక చదవాలని సూచించారు. స్వామి వివేకానంద బోధనలను అనుసరించి ఆయన అడుగుజాడల్లో నడిస్తే యువతకు తిరుగులేదని స్పష్టం చేశారు. చిన్న వయసులోనే కాలంచెల్లి మన మధ్య లేకపోయినా, సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఆయన ఆదర్శాలు చిరస్థాయిగా నిలుస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సామల హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, ఊట్ల వరప్రసాద్, ఎం. రవీందర్, గజభింకార్ శ్రీనివాస్, అమిరిశెట్టి రాజలింగం, డి. రాజయ్య, చింతల రాజు, పల్ల సురేష్, అమీనుద్దీన్, దూడం లింగమూర్తి, ఆవుల శివకృష్ణ, గోరె, సాదుల కరుణాకర్, జూపాక కుమారస్వామి, ప్రకాష్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ నగర్ నుండి పిడబ్ల్యు డి రోడ్డు వరకు దారి ఏర్పాటు చేయాలి

చొప్పదండి, జనవరి 12( ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణంలోని గణేష్ నగర్ నుండి పిడబ్ల్యుడి రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ వరకు దారి లేనందున ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గణేష్ నగర్ వాసులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతిపత్రం సమర్పించారు. ఈ దారి పూర్వం నుంచి ఉండేదని, అయితే ఆక్రమణలకు గురైందని తెలిపారు. గణేష్ నగర్ కు ముఖద్వారం ఈ రహదారి అని, దారిని ఏర్పాటు చేసి కాలనీవాసుల ఇబ్బందులు తీర్చాలని విన్నవించారు.



# ఎన్నికల్లో రిజర్వేషన్లు, ఓటర్ లిస్ట్ పారదర్శకంగానిర్వహించాలి

### -ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రాన్ని సమర్పించినజిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్,జనవరి 12,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే జగిత్యాల పట్టణం, రాయికల్ పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ లు మరియు ఓటర్ లిస్ట్ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు బిఆర్ ఎస్ నాయకుల తో కలిసి వినతి పత్రం అందజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తి తో రిజర్వేషన్ల ప్రక్రియ పారదర్శకంగా జరగాలని ఓటర్ లిస్టులో కొంత అవకతవకలు ఉన్నాయని, గ్రామాలలో ఉన్న ఓటర్లను పట్టణంలో కూడా నమోదు చేయించారని ఈఅవకతౌకలను సవరించి గ్రామాల నుండి రాయించుకున్న ఓట్లను వెంటనే తొలగించాలని అన్నారు. వార్డుల్లో ఉన్న జనాభా ప్రాతిపాదికన ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ రిజర్వేషన్ల గురించి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని కల్పిస్తామని నమ్మించి బీసీలను మోసం చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రావలసిన హక్కులను కాలరాసే ప్రయత్నం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.42% రిజర్వేషన్ లో బడుగు బలహీన వర్గాలకు బహుజన బిడ్డల కోసం అమలు చేయాలని రిజర్వేషన్లు పారదర్శకంగా నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ప్రజల సౌకర్యార్థం నిర్మించిన జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఉన్నది అంటే అది కేసీఆర్ ఆనవాళ్లే అని అన్నారు. జగిత్యాల నియోజకవర్గం మరియు జగిత్యాల పట్టణ రాయికల్ మున్సిపాల్టీలు అభివృద్ధి చెందినవి అంటే అవి కేవలం కేసీఆర్ వల్లే అని అన్నారు. గ్రామ పంచాయతీగా ఉన్న రాయికల్ ను మున్సిపాలిటీగా చేసి 25 కోట్ల రూపాయల మంజూరు చేసి రాయికల్ పట్టణ అభివృద్ధికి మంజూరు చేసిన ఘనత కేసిఆర్ కే చెందుతుందని అన్నారు. జగిత్యాల పట్టణం లో టి యూ ఎఫ్ ఐ డి సి ద్వారా అభివృద్ధి జరుగుతుంది అంటే కెసిఆర్ వల్లే అని కొత్తగా




వచ్చిన నిధులు ఏమీ లేవని అన్నారు.రాష్ట్ర సాధకుడు కెసిఆర్ కి తెలంగాణ గురించి అను అణువున తెలుసని తెలంగాణ ప్రజల సంతోషం కోరుకునే ఏకైక నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అందని ద్రాక్షగా ఉన్న మెడికల్ విద్యను పేద ప్రజల పిల్లలకు కూడా చదువుకునే విధంగా చేసినా నాయకుడు కేసీఆర్ అని అన్నారు.తల్లి బిడ్డల క్షేమం కోసం మాత శిశు హాస్పిటల్ ను ఏర్పాటు చేసి నార్మల్ డెలివరీలు చేసి, 24 గంటలు డాక్టర్ల ను అందుబాటులో ఉంచి,గర్భిణి స్త్రీల కోసం న్యూట్రిషన్ కిట్టును ఇచ్చిన ఘనత కేసీఆర్ ది, కెసిఆర్ కి ఎక్కడ పేరు వస్తుందో అని ఇప్పుడు అన్ని పథకాలు కట్ చేశారని అన్నారు.బిఆర్ఎస్ హయంలోనే చింతకుంట చెరువు మినీ ట్యాంక్ బండ్ గా మారిందని, టౌన్ హాల్ ను పునరుద్దరించుకోవడం జరిగిందని, యావర్ రోడ్డు పనులు కదలిక వచ్చిందంటే కూడా అది బిఆర్ఎస్ వల్లనే అని అన్నారు.జగిత్యాల పట్టణంలోని గరీబోళ్లకు ఒక నీడ కల్పించాలనే ఉద్దేశంతో కెసిఆర్ 4520 డబుల్ బెడ్రూంలుమంజూరు చేశారని అన్నారు.కనీసం ఇప్పుడున్న ప్రభుత్వం అక్కడున్న పేద ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం లో విఫలం అయిందని అన్నారు.జగిత్యాల్లో అభివృద్ధి జరిగింది అంటే అది కేసీఆర్ వల్లేనే అని ఇప్పటికీ కొడుతున్న కొబ్బరికాయలు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇచ్చిన నిధులతోనే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్ ఎలామాద్రి కిషోర్ ఐల్నేని వెంకటేశ్వర్ రావు దయాల మల్లారెడ్డి రిజ్వాన్ యూసఫ్ ఖాన్ అనురాధ కవిత రంజిత్ , పెండెం గంగాధర్ గంగిపెల్లి వేణు మాధవ్ కొమ్మెర మధుకర్ చెగుర్ల భగవాన్ రాజ్ ప్రణయ్ తుడిగే భారత ప్రశాంత్ ఫహద్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తి,

### పుస్తకాల్లోనే విజ్ఞాన బాండాగారం దాగి ఉంది,

### తాత్కాలిక గ్రంథాలయం ప్రారంభోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,

ఎండపల్లి,జనవరి 12, (ప్రజా జ్యోతి)
స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఎండపల్లి మండల కేంద్రంలో,స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఏర్పాటుచేసిన తాత్కాలిక గ్రంథాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో మాజీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి తో పాటు,పలువురు సర్పంచ్ లు, యువజన సంఘాల నేతలు ,హాజరై ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభించి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో పలువురు సహకారంతో ప్రోత్సాహంతో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ సింగల్ విండో చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి ,మాట్లాడుతూ నేటి యువతకు ఆయన ఆదర్శమన్నారు. వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తి అని, పుస్తకాల ద్వారానే






విజ్ఞానాన్ని పెంచుకోవచ్చని, యువతీ,యువకులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారన్నారు, వివేకానందుని జయంతి సందర్భంగా, యువజన దినోత్సవం రోజున తాత్కాలిక గ్రంథాలయం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, పూర్తిస్థాయిలో మండల కేంద్రంలో ఎప్పటికీ ఉండిపోయే విధంగా ప్రభుత్వం నుండి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో శాశ్వత గ్రంథాలయం భవనం ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, అదేవిధంగా ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు, ఈ కార్యక్రమంలో ఎండపల్లి సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి. ఎంపీడీఓ కృపాకర్,ఉపసర్పంచ్ దాసరి కళ్యాణి కొమురయ్య,రాజారాంపల్లి సర్పంచ్ సంగ రమేష్ కొత్తపేట సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి,సర్పంచ్ గోడిసెలపేట కందికట్ల అమృత రాజేష్ ప్యాక్స్ మాజీ చైర్మెన్ గూడ రాంరెడ్డి,కొత్తపేట మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ ,ఉపాధ్యాయులు కుమారస్వామి,విశ్రాంత ఉపాధ్యాయులు బంగారయ్య కుంట మల్లారెడ్డి,గడ్డం నంది రెడ్డి, స్వామి వివేకానంద యూత్ సభ్యులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 12 , (ప్రజా జ్యోతి):
స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో సోమవారం



ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద యువతకు శాశ్వత స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడని కొనియాడారు. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడిగా వేదాంత, యోగ తత్వశాస్త్రాలకు విశేష ప్రచారం కల్పించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్తగా ఆయన నిలిచారన్నారు.
వివేకానంద బోధనలు నేటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయని, 19వ శతాబ్దం చివర్లో హిందూ మతాన్ని ప్రపంచ స్థాయిలో ప్రధాన మతంగా నిలిపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. భారతదేశ చరిత్ర, హిందూ తత్వచరిత్రలతో పాటు విదేశాల్లోనూ ఆయన చేసిన ప్రసంగాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తుండిపోయాయని పేర్కొన్నారు.
ప్రత్యేకంగా చికాగోలో జరిగిన తొలి ప్రసంగం నేటికీ ప్రపంచం గుర్తు చేసుకుంటున్న చారిత్రక ఘట్టమని తెలిపారు. ఆ సభలో భారతదేశం తరపున హాజరైన వారిలో వివేకానంద ఒక్కరే పిన్న వయస్కుడిగా ఉండటం విశేషమన్నారు.
"ఇనుప నరాలు, ఉక్కు కండరాలున్న వందమంది యువకులను ఇస్తే దేశాన్ని మార్చి చూపిస్తాను" అన్న ఆయన మాటలు యువతకు మార్గదర్శకమని చెప్పారు.
దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువత చేతుల్లోనే ఉందని వందేళ్లకు ముందే స్పష్టం చేసిన దార్శనికుడు వివేకానందుడని అన్నారు.
ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, వొళ్లె తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పోగుల రాజు, మోసంపల్లి శ్రీధర్, ముంజ రాజేంద్రప్రసాద్, గాదాసి సతీష్, శిలారపు మహేష్, మధుకరన్, కుక్క అంజి సాయి తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘాలకు క్రీడా సామాగ్రి పంపిణీ

చొప్పదండి, జనవరి 12 ( ప్రజా జ్యోతి):
వివేకానంద జయంతి సందర్భంగా కరీంనగర్ కళాభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా చొప్పదండి మండలంలోని యువజన సంఘాలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఓ రాంబాబు, చల్లా అనూష్, జాగిరి సాయి గణేష్, జిట్ట కుమార్,సంగ నరేష్, తాడూరి శివకృష్ణ, అలంకారి సాయి కృష్ణ, కోటేష్, రాజేంద్ర, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



## స్వామీ వివేకానంద జీవితం యువతకుస్ఫూర్తిదాయకం

### --ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,జనవరి 12,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం 45వ వార్డులో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినజగిత్యాలశాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ ,
గోలి శ్రీనివాస్ నాయకులు గట్టు సతీష్, బోడ్ల జగదీష్,పిప్పరి అనిత,పోతునుక మహేష్ రాజగోపాల చారి,కౌన్సిలర్ లు నాయకులు,యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలో 163వ వివేకానంద.జయంతి వేడుకలు.....

ఎల్లారెడ్డిపేట జనవరి 12( ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు జరిగాయి. జనవరి 12న యూత్ డే గా కూడా పిలుస్తారు. వివేకానంద జననం 1863 జనవరి 12



జరుపుకుంటాం. మండలంలో ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి గ్రామాలలో వివేకానంద జయంతిని జరుపుకున్నారు. గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు విగ్రహానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్న .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు వివేకానంద యూత్ కార్యదర్శి పిట్ల శ్రీశైలం, రాజిరెడ్డి ,దేవయ్య, పిల్లి రవి, మర్రి శ్రీనివాస్ రెడ్డి ,మల్లేష్, వంగల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల ,కోతుల బెడద నుండి బొప్పాపూర్ణ కాపాడుదాం నిర్ణయం......

### కొత్త సర్పంచి గీతాంజలి పాలకవర్గం నిర్ణయం.....

ఎల్లారెడ్డిపేట జనవరి 12( ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలో ని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచి పాలకవర్గం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించి గ్రామంలో తీవ్ర బెడదగల



కోతులను, కుక్కల నుండి గ్రామ ప్రజల బాధలు తీర్చవలసిన ప్రథమ కర్తవ్యం గా నివారణకు చర్యలు చేపడతామని, పారిశుధ్యం నీటి నిర్వహణ , ప్రజా పంపిణీ వాటిపై దృష్టి పెడతామని పాలకవర్గం గ్రామ ప్రజలు ముక్తకంఠంతో తీర్మానించుకున్నారు. ఇందులో గ్రామ సర్పంచ్ గీతాంజలి శ్రీనివాసరెడ్డి ,ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి వార్డ్ మెంబర్స్ కృష్ణా, వెంకటేశు రెడ్డి ,ప్రసాద్, పద్మా రెడ్డి ,దేవవ్వ, అనసూయ ,మంగ లత గ్రామపంచాయతీ సెక్రటరీ సంతోష్ జిపిఓ గ్రామసభకు ఆలస్యంగా రావడం పాలకవర్గం ఆరా తీశారు . గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చొప్పదండి లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

చొప్పదండి, జనవరి 12 (ప్రజా జ్యోతి):
స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం)ని పురస్కరించుకుని చొప్పదండి బీజేపీ పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భగా వక్తలు మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింపచేయడం లో , యువశక్తిని చైతన్యపరచడం లో వివేకానందుడు కృషి అమూల్యం, అనితరసాధ్యమని అన్నారు.ఆయన సూక్తులు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నాయనీ, భవిష్యత్తులోనూ నింపుతాయన్నారు.ఈ భూగోళం ఉన్నంతవరకు ప్రతి ఒక్కరిలో ఏదో రూపంలో ఆయన స్ఫూర్తి నింపుతూనే



ఉంటారని అన్నారు.కులాలు, మతాలు, వర్గాలుగా విడిపోయి కొట్టుకుంటున్న నేటి సమాజం వివేకానందుని సూక్తులతో మరోసారి జాగృతం కావాలని, భారతీయతత్వం, సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలగాలని చెప్పారు. ఆ స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపాలని ,అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుండేటి శివ శంకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ,మాజీ పట్టణ అధ్యక్షుడు రాజన్నల రాజు, నాయకులు మంచికట్ల మల్లేష్,జిట్టా కుమార్,సంగ నరేష్,మంద శ్రీరాం,సులువ సంతోష్,బొడిగె సురేష్,కోటగిరి ప్రశాంత్,దండె మహేష్,గంగారాం,గంగు సంపత్,అర్థవెల్లి శ్రీను,స్వర్గం కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శం



**నేలకొండపల్లి, జులై 12 ప్రజా జ్యోతి:** నేటి యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శమని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాదారం లో సోమవారం స్వామి వివేకానంద జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఆయన దేశభక్తి, సేవా గుణం ను ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఆయన బోధనలు నేటి యువత లో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. యువత సమాజంలో గుర్తింపు పొందేందుకు మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల నాయకులు గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, గెల్లా నాగసాయి, జెల్లా సురేష్, కొదమగుండ్ల స్వామిదాసు, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు

## పేదల ఇళ్లలో వెలుగులు అందించేందుకు గృహాజ్యోతి

– మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి, జనవరి 12 ప్రజా జ్యోతి:** పేదల ఇళ్లలో వెలుగులు నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం గృహా జ్యోతి పథకం ను ప్రవేశపెట్టినట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో వల్లాల కవిత అనే లబ్దిదారులకు ఉచిత విద్యుత్ మంజూరు పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... .ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదలకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కు ఉన్న దృడమైన నిబద్ధత కు సృష్టమైన నిదర్శమని అన్నారు. వ్యవసాయ రంగం ను మరింత బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతీ ఇంటా వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లుతెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో పాలేరు లో అభివృద్ధి తో పాటు పలు సంక్షేమ పథకాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాకోత్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, విద్యుత్ ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శి రవి, పైనంపల్లి సోసైటీ మాజీ చైర్మన్ నల్లాని మల్లిఖార్జునావు, సిబ్బంది రమేష్, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## శర వేగంగా బౌద్ధక్షేత్రం పనులు పూర్తి చేస్తాం

– ఎక్కడా కూడ ఆనవాళ్లను చెడగొట్టే చర్యలు చేపట్టం

– పురావస్తు డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్



**నేలకొండపల్లి, జనవరి 12 ప్రజా జ్యోతి:** బౌద్ధక్షేత్రంలో జరుగుతున్న పనులను అనుకున్న సమయానికి శర వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ పేర్కొన్నారు. స్థానిక బౌద్ధక్షేత్రం వద్ద జరుగుతున్న పనులను సోమవారం పరిశీలించారు. ఇటీవల పనుల వద్ద బయటపడ్డ మట్టి కుండ ను పరిశీలించి వాటిని బయటకు తీసేందుకు సిబ్బంది కి పలు సూచనలు చేశారు. కుండ లో లభించిన మట్టి ప్రతిమ లను ఇతర వస్తువులను శాఖ ఆధ్వర్యంలో భద్రపరచేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....చరిత్ర కలిగిన బౌద్ధక్షేత్రం వద్ద లభించే వస్తువులను భద్రపరుస్తున్నట్లు తెలిపారు. 'అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న పనుల వలన ఎక్కడా కూడ ఆనవాళ్లు కు నష్టం లేకుండా తగిన జాగ్రత్తలతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. పురాతనంగా ఉన్నట్లుగానే దొరికిన ఆధారాల మేరకు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశాలు నిర్వహించేలా ఉన్న ఆనవాళ్లు...యాగశాలలు అన్ని కూడ అదే రూపంలో నిర్మించనున్నట్లు తెలిపారు. గతంలో పని చేసిన వారి సలహాలు కూడ తీసుకుంటామని పేర్కొన్నారు. ఈపనులను మరో నెల రోజులలో పూర్తి చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మరి కొద్ది రోజులలో మంత్రి శ్రీనివాసరెడ్డి, శాఖ డైరెక్టర్ లు సందర్శించి విధంగా కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. వారు పరిశీలన అనంతరం వారి అమోదం మేరకు పనులు "వెంటనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్ లు నర్సింగ్ నాయర్, శంకర్, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు



**కారేపల్లి,జనవరి 12, ప్రజాజ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం మాజీ సర్పంచ్ ఈసం అరుణ-భద్రం దంపతుల కుమార్తెలు తుల్యశ్రీ,బాషిణిశ్రీల నూతన వస్త్రాలంకరణ మహోత్సవ వేడుక సోమవారం వారి స్వగ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి రేగులగూడెం సర్పంచ్ మోతి వీరస్వామి, గేటు కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, సీనియర్ జర్నలిస్టులు కొండపల్లి వెంకటేశ్వరరావు,తేళ్ళ శ్రీనివాసరావు,పగడాల నాగేశ్వరరావు లతోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వారి బంధువులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి జనవరి12(ప్రజా జ్యోతి)** యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానందుని జీవితం అందరికీ ఆదర్శప్రాయమని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం పట్టణ శివారులో గల వివేకానంద కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి,ఆమె నివాళులు అర్పించారు.రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.లక్ష్యం దిశగా కృషి చేస్తే విజయం తప్పని సరిగా వరిస్తుంది.నిజాయితీ, ధైర్యం, నమ్మకం, శ్రమ ఉంటే విజయం తప్పక వరిస్తుందని వివేకానంధుడు చేసిన బోధనలు గుర్తు చేశారు. అనంతరంస్వచంద సేవకులకు స్వామి వివేకానంద 164 వ జయంతి ( జాతీయ యువజన దినోత్సవం ) పురస్కరించుకొని రామకృష్ణ సేవాసమితి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వచంద సంస్థల యువతను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడారు.సన్మానం పొందిన వారిలో యువభారత్ శక్తి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు క్రాంతి కుమార్, యువసేవ సమితి నిర్వాహకులు జొన్నలగడ్డ రాజు, ఉదయ్ కుమార్, సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమములో జి ఆర్ మఠానికి చెందిన దేవనాద్, జి ఆర్ స్వామీజీ పాల్గొని పాల్గొని స్కూలు,కాలేజీ కరస్పాండెంట్స్ మరియు హెడ్మాస్టర్స్ తో సమావేశమై విద్యార్థులలో సృజనాత్మక తను పెంచే సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, రామకృష్ణ సేవాసమితి నిర్వాహకులు చలగుళ్ల శ్రీనివాసరావు, గట్టే వాసు,చీకటి శ్రీనివాసరావు, చల్లగుల్ల అప్పారావు, పసుపులేటి నాగేశ్వరరావు,నాయుడు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ తదితర సంస్థల ప్రతినిధులు వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సాగు ఖర్చులు తగ్గుతూ రైతులకు ఆదాయం పెరగాలి: మంత్రి తుమ్మల

– చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్‌లను ప్రారంభించిన మంత్రి తుమ్మల

– రైతులు అవసరం మేరకే యూరియా వినియోగించాలి – భూసారం కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత
















**రఘునాథపాలెం, ప్రజా జ్యోతి** సాగు ఖర్చులు తగ్గుతూ ఆదాయం పెరిగేలా నూతన పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ డ్రోన్ వినియోగించి పురుగుల మందులు మోతాదులో మాత్రమే చల్లడం ద్వారా భూసారం పెరుగుతుందని, యూరియా వినియోగం తగ్గుతుందని పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. కెమికల్స్ ఉన్న ఎరువులు వాడకం అధికం కావడం వల్ల పురుగుల మందులు అవసరం ఉంటుందని, రైతులు క్రమ పద్ధతిలో సహజ పద్ధతులలో సాగు చేయడం వైపు దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. బోగస్ కంపెనీలు హెచ్.డి. విత్తనాల పేరిట నకిలీ విత్తనాలు రైతులకు అందించడం వల్ల చాలా నష్టపోతున్నారని మంత్రి తెలిపారు. వ్యవసాయ డ్రోన్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు శిక్షణ అందించి, వారికి సబ్సిడీపై అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని అన్నారు. శాటిలైట్ వినియోగించుకుంటూ తెగులు ఎక్కడ ఉందో గుర్తించి అక్కడ మాత్రమే పురుగుల మందు వినియోగించేలా పైలెట్ ప్రాజెక్టు అగ్రి వాస్ కంపెనీతో అమలు చేస్తున్నామని అన్నారు.మన పంట పొలాల ఆరోగ్య పరిస్థితిల గురించి రైతులు తెలుసుకోవాలని అన్నారు. సాయిల్ టెస్టింగ్ రికార్డులను అప్ డేట్ చేస్తూ ప్రతి రైతుకు వివరాలు అందించే విధానం ప్రవేశపెడుతున్నామని అన్నారు. రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంట నాట్లు వేయడం, పురుగుల మందు చల్లడం వంటి అనేక రకాలుగా వ్యవసాయ డ్రోన్ వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు అధికంగా యూరియా వాడితే పంట పండే శక్తి భూమి కోల్పోతుందని, దీనిని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని, ప్రతి రైతు తమ భూమి యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగు పర్చుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, కొంతమంది రైతులు ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల యూరియా వినియోగిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇదే పద్ధతి కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ భూములలో గడ్డి కూడా మొలవదని, రైతులను నాశనం చేసే రాజకీయాలు మనకు అవసరం లేదని అన్నారు. ఎరువుల ధరలు క్రమబద్ధీకరణ ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని, కాంప్లెక్స్ ధర 1800,యూరియా ధర 260 ఉండటంతో అధికంగా యూరియా వాడటం జరుగుతుందని అన్నారు. రైతులు యూరియా అవసరానికి మించి వినియోగించకుండా అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. మన దగ్గర చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉంటారని, వారికి అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత వచ్చే విధంగా కంపెనీలు కృషి చేయాలని మంత్రి తెలిపారు. వరి, పత్తి, మిర్చి పంటల సాగులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో కొనసాగుతుందని, భవిష్యత్తులో మన భూమి భూసారం కోల్పోకుండా కాపాడుకుంటూ వ్యవసాయం కొనసాగించాలని మంత్రి పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా పంట దిగుబడులు పెరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ సాగులో యూరియా, పురుగుల మందు వాడకం చాలా తగ్గించాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రోన్ ల ద్వారా వ్యవసాయ రంగంలో ఎటువంటి లాభాలు ఉంటాయి అనే అంశాలను రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రోన్ వినియోగం ద్వారా కూలీల కొరత సమస్య తగ్గుతుందని, ఎంత అవసరమో అంతే యూరియా పొలాల్లో వాడటం వల్ల మన భూముల సారం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, చింతగుర్తి సర్పంచ్ ప్రియాంక, బైయర్ కంపెనీ ప్రతినిధులు నాయుడు, శివానంద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా మణులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా – విజేతలకు బహుమతులు అందించి ఎమ్మెల్యే





**కల్లూరు జనవరి 12 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణ మునిసిపాలిటీలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కమిషనర్ మేడూరి రామచంద్రరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా మహిళా మణులకు ఘనంగా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ పుట్టినరోజు వేడుకలు కల్లూరు మండలం మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా మణులకు కల్లూరు అధికార యంత్రాంగానికి నాయకులకు కార్యకర్తలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ అంటేనే రైతన్న పండుగ అని ధాన్యం ధనం సిరి సంపదల హరివిల్లు కుటుంబం అంతా పండుగ వేళలో పతంగుల ఎగరవేత సంస్కృతి సంప్రదాయాల రంగోలీల పోటీలతో ఆటపాటల మేళవింపు కల కలిసిన పండుగ సంక్రాంతి పండుగ అన్నారు. అనంతరం కల్లూరు మార్కెట్ యార్డులో ముత్యాల ముగ్గుల పోటీలో విజేతలను ఎంపిక చేసే న్యాయ నిర్ణయతలుగా చావా శిరీష, బిందు ప్రియ, ఎం. శ్రీదేవిలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా విజేతలకు మొదటి బహుమతి బీరువా ను కంచ పోగు అనిత గెలుపొందారు. రెండవ బహుమతి గ్రైండర్, మూడవ బహుమతి ఎలక్ట్రానిక్ కుక్కర్ ను విజేతలకు అందజేశారు. మరియు సంక్రాంతి పండగ సంబరాల్లో మహిళలతో కలిసి పాల్గొని భోగి మంట ఆటపాటల్లో పాల్గొన్న సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రభుత్వ అధికారులు తహసిల్దార్ పులి సాంబశివుడు, గ్రామ పాలన అభివృద్ధి అధికారి చంద్రశేఖర రావు, సిడిపిఓ నిర్మల జ్యోతి, మున్సిపాలిటీ కమిషనర్ మెదురి రామచంద్రరావు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, రక్షణ శాఖ అధికారి డి. హరిత, అంగన్వాడి సూపర్వైజర్స్ సిబ్బంది, కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఆళ్లకుంట నరసింహ రావు, కస్తాల నరేంద్ర,మరియు కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణి ఒప్పంద కార్మికులకు సియంపియఫ్ ఖాతా పాస్ బుక్ ల పంపిణీ








**కొత్తగూడెం సింగరేణి, జనవరి 12 - ప్రజాజ్యోతి:** సింగరేణి కొత్తగూడెం సివిల్ డిపార్ట్మెంట్ లో నిర్వహించిన కార్యక్రమం లో సోమవారం సింగరేణి కార్పొరేట్ ఏరియాలో పనిచేయుచున్న ఒప్పంద కార్మికులకు సంబందించి 2023-24 సంవత్సరం వరకు వారి వారి సి.యం.పి.యఫ్ ఖాతా నందు జమ అయిన డబ్బులకు సంబంధించిన సి.యం.పి.యఫ్ ఖాతా పాస్ బుక్ లను ఒప్పంద కార్మికులకు పంపిణీ చేశారు. జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్-1 కే.వంశీధర్ కుసుంభ , విశిష్ట అతిధులుగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం.కనకమ్మ, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ లు హాజరై ఒప్పంద కార్మికులకు సి.యం.పి.యఫ్ ఖాతా(2023-24) పాస్ బుక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒప్పంద కార్మికులు అందరూ కూడా సి.యం.పి.యఫ్ రికవరీ అయ్యే విధంగా చూసుకోవాలని దానివల్ల కలిగే ప్రయోజనాలు ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలని, ఎట్టి పరిస్థితిలోనూ సిఎంపిఎఫ్ ను విత్ డ్రా చేసుకోవద్దని, క్రమం తప్పకుండా 10 సంవత్సరాలు సిఎంపిఎఫ్ ఉద్యోగుల ఖాతా నందు జమ అయితే వారికి మరియు వారి కుటుంభ సభ్యులకు పెన్షన్ సదుపాయం ఉంటుంది అని, భవిష్యత్తులో సి.యం.పి.యఫ్ ఖాతా నందు ఉన్న మొత్తము ఉద్యోగులు తెలుసుకునే విధంగా నూతన విధానాలను కూడాతీసుకువస్తున్నామని, త్వరలో 2024-25 సంవత్సరానికి సంబందించిన సిఎంపిఎఫ్ వివరాలను కూడా పాస్ బుక్స్ లో నమోదు చేసి ఇస్తామని తెలిపారు. సిఎంపిఎఫ్ ఆసిస్టంట్ కమిషనర్ పి.చిరంజీవి, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ వై.వి.ఎల్.వరప్రసాద్, ఎస్ఈ (సివిల్) పి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ శ్రీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు,సిఎంపిఎఫ్ నుండి వి.సులోచన, వెంకటేశ్వర్లు, ఆసిస్టంట్ సూపరింటెండెంట్ ఏవి రమేష్ తో పాటు సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఉద్యోగులు , ఒప్పంద కార్మికులు పాల్గొన్నారు.

## కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలి

ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి





**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 12, ప్రజా జ్యోతి** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి చురుకైన పాత్ర పోషించాలని పాల్వంచ ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి అన్నారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన సర్పంచ్ లతో మొదటి ఆహ్వాన సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ విధులు, బాధ్యతలు, పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రత్యేకించి ప్రభుత్వం 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని త్వరలో ఏర్పాటు చేస్తుందని ,ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరై పూర్తి అవగాహనతో గ్రామపంచాయతీలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుపోవాలని సూచించారు. ఈ సమావేశంలో కార్యాలయ సూపర్డెంట్ సుధాలక్ష్మి, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా, ఏపిఎం మీరాభి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల ఇవ్వలేని వాడు.. ఏం ఉద్ధరిస్తాడు

మొదటిపేజీ తరువాయి..

జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసింర్డు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింర్డని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, ÷÷-లవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనతో మహబూబ్ నగర్ గులాబీ వనంలా మారింది. బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికాయి. కేసీఆర్ జిందాబాద్, కేటీఆర్ జిందాబాద్ నినాదాలతో పాలమూరు మారుమోగింది. షాద్‌నగర్‌లో పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం స్వీకరించిన కేటీఆర్.. పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తూ ర్యాలీగా ముందుకు కదిలారు.అనంతరం



అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ మహబూబ్ నగర్ గ్రౌండ్‌లో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను సన్మానించారు. కాంగ్రెస్ అణివేతను ఎదుర్కొని పోరాడి ఎన్నికల్లో గెలిచినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ శ్రేణులు, ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా కేటీఆర్‌పై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాలానగర్ మండలం పెద్దాయిపల్లి చౌరస్తాలో కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జడ్చర్ల గులాబీ దండు చూపించిన ప్రేమకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ కేటీఆర్ , మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ముందుకు సాగారు. హైద్రాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పొడవునా జడ్చర్ల నియోజకవర్గ కార్యకర్తల ఉత్సాహాన్ని కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ కంటే ఎక్కువ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకొని సత్తా చాటినందుకు కేటీఆర్ ప్రశంసించారు.

## యూరియా వాడకం తగ్గించండి

మొదటిపేజీ తరువాయి..



వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ప్రజాసేవలో మీడియా పాత్ర కీలకం

మొదటిపేజీ తరువాయి..

ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ సిబ్బంది సుధాకర్,రాజీవ్,ప్రజాజ్యోతి సూర్యాపేట జిల్లా ప్రతినిధి దోసపాటి అజయ్ కుమార్,వీ3 రిపోర్టర్ రాంబాబు,ప్రైమ్ 9 రిపోర్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సంచలన వార్త కథనాలతో దూసుకుపోతున్న ప్రజాజ్యోతి

మొదటిపేజీ తరువాయి..

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్,మెజిస్ట్రేట్ సి. నారాయణ రెడ్డి అభినందనలు తెలియజేశారు.సోమవారం ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన సీనియర్ జర్నలిస్ట్,ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల శ్రీనివాస్ తో కలసి కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ లో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ పత్రికలు సమాజంలో నెలకొన్న సమస్యలపై వార్త కథనాలను ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంలో ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక ముందు వరుసలో ఉంటుందన్నారు. నేటి సమాజంలో ఎన్నో అవినీతి,అక్రమాలు,చట్ట విరుద్ధ కార్యకలాపాలు, గంజాయి,మత్తు పదార్థాలు, దొంగతనాలు,దోపిడీలు చోటు చేసుకుంటున్నాయని, వీటన్నిటిని అరికట్టేందుకు జర్నలిస్టులు ఎప్పటికప్పుడు వార్తా కథనాలు రాసి వెలుగులోకి తీసుకువచ్చి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జర్నలిస్టులు పగలు రాత్రి అనే తేడా లేకుండా ఎండ వాన చలి లెక్కచేయకుండా వార్తలను సేకరిస్తూ సమాజంలో నెలకొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్నారన్నారు.సోషల్ మీడియా హల్చల్ చేస్తున్న నేటి రోజుల్లోనూ పత్రికలు తమ హవా కొనసాగిస్తున్నాయంటే అది పత్రికల గొప్పతనం అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ ను అభినందిస్తూ అడ్వాన్సుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండలాలను రేషనలైజ్ చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బ్జడెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారదులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ÷ల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, ఉ÷ సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండింగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి. పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. సరిగా వసూళ్లు చేస్తే చాలు'అని అన్నారు.

## తగ్గేదేలే..

- బయట పడ్డ బిజెపి అంతర్గత విభేదాలు
- మాజీ ఎంపీ ముందే తిట్ల దండకం

పరకాల, జనవరి 12,(ప్రజా జ్యోతి): సోమవారం పరకాల పట్టణంలో జరిగిన బిజెపి మున్సిపల్ సన్నాహక సమావేశంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతుండగా బిజెపి నాయకులు ఒకరిపై ఒకరు తిట్ల దండకం అందుకున్నారు. బిజెపి భ్రష్టుపడుతుందని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ బూతులు తిట్టుకోవడంతో ఒక్కసారిగా సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు నివ్వెర పోయారు. పరకాల పట్టణానికి చెందిన ఒక బీజేపీ నాయకునీ వలన పార్టీ నష్టపోతుందని చెడ్డ పేరు వస్తుందని మరో ముఖ్య నేత అనడంతో ఒకరిపై ఒకరు తిట్ల పురాణం అందుకున్నారు. పార్టీ శ్రేణులు జోక్యం చేసుకున్న సద్దుమనగకపోవడంతో దామర మండల నాయకుడ్ని పార్టీ శ్రేణులు బయటకు తీసుకపోవడంతో కొంత సద్దుమణిగిందని చెప్పొచ్చు.

# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం



మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక మొదటిపేజీ తరువాయి.. ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.



## పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్,జనవరి 12(ప్రజాజ్యోతి): వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ-జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967